జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

**కావలెను**

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

**పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి**

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 15 సంచిక 285 విశాఖపట్నం | సోమవారం 12 జూన్2023 | 8 పేజీలు | వెల : 5.00




## జగన్ పాలనంతా అవినీతిమయం: అమిత్‌షా

విశాఖ: సీఎం జగన్ నాలుగేళ్ల పాలన అంతా అవినీతిమయమని కేంద్రమంత్రి అమిత్‌షా ఆరోపించారు. ప్రధాని మోదీ 9 ఏళ్ల పాలన విజయోత్సవాల్లో భాగంగా విశాఖలోని రైల్వేగ్రౌండ్‌లో బీజేపీ భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ సభలో ఆయన మాట్లాడుతూ.. రైతుల ఆత్మహత్యల్లో ఏపీ మూడోస్థానంలో ఉందని విమర్శలు గుప్పించారు. అన్నదాతల ఆత్మహత్యలు ఆపని జగన్ సిగ్గుపడాలన్నారు. కేంద్రం ఇస్తున్న ఇళ్లకు జగన్ పేరు పెట్టుకున్నారని దుయ్యబట్టారు. ప్రధాని మోదీ ఇస్తున్న ఉచిత బియ్యం పథకానికి కూడా జగన్ ఫొటోనా అని ప్రశ్నించారు. వైసీపీ వచ్చాక విశాఖ అరాచక శక్తులకు అడ్డాగా మారిందని ధ్వజమెత్తారు. పదేళ్లలో ఏపీ అభివృద్ధికి రూ.5 లక్షల కోట్లు ఇచ్చామని తెలిపారు. మైనింగ్, మాఫియా, గంజాయికి ఏపీ అడ్డాగా మారిందని దుయ్యబట్టారు. అమరావతి, విశాఖ, కాకినాడ, తిరుపతిని స్మార్ట్ సిటీలు చేస్తున్నామని అమిత్‌షా ప్రకటించారు.

**ప్రపంచ దేశాలన్నీ మోదీ జపం చేస్తున్నాయి**

"యూపీఏ పాలనలో రూ.12 లక్షల కోట్ల అవినీతి జరిగింది. మోదీ 9 ఏళ్ల పాలనలో ఒక్క అవినీతి ఆరోపణ రాలేదు. కాంగ్రెస్ సర్కార్ ఒక్క అవినీతి ఆరోపణపైనా చర్యలు తీసుకోలేదు. పుల్వామా దాడి ఘటన జరిగిన 10 రోజుల్లోనే పాక్‌కు బుద్ధి చెప్పాం. చొరబాట్లను సర్జికల్ స్ట్రైక్స్‌తో ఎదుర్కొన్నాం. 70 కోట్ల మంది పేదలకు అనేక పథకాలు అమలు చేశాం. రైతులకు ఏటా రూ.6 వేలు సాయం అందిస్తున్నాం. కేంద్ర పథకాలకు జగన్ తన పేరు చెప్పుకుంటున్నారు. ప్రపంచంలో భారత ప్రతిష్ఠను మోదీ పెంచారు. ప్రపంచ దేశాలన్నీ మోదీ జపం చేస్తున్నాయి. మోదీ వచ్చాక దేశ రక్షణ వ్యవస్థ బలోపేతం అయింది'' అని అమిత్‌షా గుర్తుచేశారు.

## ఇంటర్నెట్‌పై నిషేధాన్ని మరో ఐదు రోజుల పొడిగించిన మణిపూర్



ఇంఫాల్ : మణిపుర్‌లో హింసాత్మక ఘటనల నేపథ్యంలో మరో ఐదు రోజుల పాటు ఇంటర్నెట్ సేవలపై నిషేధాన్ని పొడిగిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. జూన్ 15మధ్యాహ్నం 3 గంటల వరకు ఇంటర్నెట్ నిషేధం అమల్లో ఉంటుందని శనివారం హోం శాఖ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. చాలా జిల్లాల్లో, ముఖ్యంగా ఇంఫాల్ ఈస్ట్ మరియు ఇంఫాల్ వెస్ట్‌లలో కర్ఫ్యూని సడలించారు. ఇంఫాల్‌లో ఉదయం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఆంక్షలు సడలించినట్లు ముందస్తు ఉత్తర్వుల్లో పేర్కొంది. శుక్రవారం ఇంఫాల్‌లోని ఓ గ్రామంలో జరిగిన కాల్పుల్లో ముగ్గురు వ్యక్తులు మరణించిన సంగతి తెలిసిందే. ఈ కాల్పుల ఘటనలో మరో ఇద్దరు వ్యక్తులు గాయపడినట్లు అధికారులు తెలిపారు. తిరుగు బాటుదారులు మెయితీ కమ్యూనిటకీ చెందిన వారని, కూంబింగ్ ఆపరేషన్ పేరుతో గ్రామస్తుల నుండి సమాచారం సేకరించేందకనే సాకుతో వారిపై కాల్పులు జరిపినట్లు అధికారులు పేర్కొన్నారు. అయితే గడిచిన 24 గంటల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు రాష్ట్రంలో చోటు చేసుకోలేదనిరాష్ట్ర సమాచార ప్రసార శాఖ మంత్రి సపమ్ రంజన్ తెలిపారు. పరిస్థితులు సాధారణ స్థితికి చేరే అవకాశాలు కన్పిస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. మణిపూర్ వ్యాప్తంగా 349 సహాయక శిబిరాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

## తీవ్రరూపం దాల్చనున్న బిపోర్‌జాయ్ తుఫాను..



గాంధీనగర్ : ఆగ్నేయ అరేబియా సముద్రంలో ఏర్పడిన బిపోర్‌జాయ్ తుఫాను అత్యంత తీవ్రమైన తుఫానుగా మారిందని వాతావరణ శాఖ (ఐఎండి) ఆదివారం తెలిపింది. రానున్న 24 గంటల్లో ఇది మరింత బలపడి గంటకు 170 కి.మీ కంటే వేగాంగా బలమైన గాలులు వీచే అవకాశముందని అధికారులు తెలిపారు. తుఫాను ఉత్తర ఈశాన్య దిశగా కదులుతూ జూన్ 15 నాటికి గుజరాత్, పాకిస్తాన్ తీరాలను తాకే అవకాశముందన్నారు. రాబోయే ఐదు రోజుల్లో సౌరాష్ట్ర – కచ్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షాలతో పాటు గంటకు 180 కి.మీ వేగంతో గాలులు కూడా వీచే అవకాశమున్నట్లు తెలిపారు. అల్పపీడనం అంతకంతకు బలపడి బుధవారం నాటికి మరింత తీవ్రమవుతుందన్నారు. గుజరాత్ తీరంలో రానున్న ఐదు రోజుల పాటు గాలులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం కూడా ఉంది. తీరప్రాంత వాసులను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాల్సిందిగా అధికారులు హెచ్చరించారు. ఇప్పటికే పర్యాటక కేంద్రమైన తితాల్ బీచ్లో కెరటాల ఉధఅతి ఎక్కువవడంతో పర్యాటకులు సందర్శించకుండా తాత్కాలికంగా నిలిపివేశారు. గుజరాత్, కర్ణాటక, కేరళ, లక్షద్వీప్ తీరప్రాంతాల్లోని జాలరులను వేటకు వెళ్లవద్దని కూడా సూచించారు. సింధ్, బలూచిస్తాన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని పాకిస్తాన్ ప్రభుత్వం హెచ్చరించింది. జూన్ 13 నుండి సింధ్, మక్రాన్ తీర ప్రాంతాల్లో ఉరుములతో కూడిన వర్షం కురవవచ్చని పాకిస్తాన్ వాతావరణ శాఖ (పిఎండి) తెలిపింది.

## ఏపీలోకి ప్రవేశించిన.. నైరుతి రుతుపవనాలు



అమరావతి: ఏపీకి చల్లటి కబుతు అందించింది వాతావరణ శాఖ.. ఆంధ్రప్రదేశ్‌లోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. తిరుపతి జిల్లా శ్రీహరి కోట సమీప ప్రాంతాలపై రుతుపవనాలు విస్తరించాయని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఏపీలోని శ్రీహరికోటతో పాటు కర్ణాటక, తమిళనాడులోని ధర్మపురి, రత్నగిరి, శివమొగ్గ, హాసన్ తదితర ప్రాంతాల్లోకి ప్రస్తుతం రుతుపవనాలు ప్రవేశించినట్లు వాతావరణ శాఖ తెలిపింది. కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లోని మరిన్ని ప్రాంతాలకు నైరుతి విస్తరించేందుకు అనువైన పరిస్థితులు ఉన్నట్టు స్పష్టం చేసింది. రాగల 24 గంటల్లో ఏపీలోని మరికొన్ని ప్రాంతాల్లోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తాయని, ఈ ప్రభావంతో జల్లులు పడే అవకాశముందని వెల్లడించింది. మరోవైపు ఈరోజు, రేపు, ఎల్లుండి తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గంటకు 30 నుంచి 40కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని అధికారులు తెలిపారు. ఇదే సమయంలో ఈరోజు, రేపు తెలంగాణలో అక్కడక్కడ వడగాల్పులు వీచే అవకాశముందట. కాగా నేడు ఖమ్మం, కొత్తగూడెం, ఆదిలాబాద్, కుమురంభీమ్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో , సోమవారం ఆదిలాబాద్, కుమురంభీమ్, మంచిర్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశముందని తెలిపింది.

## నేటి నుండి పాఠశాలలు పునఃప్రారంభం



అమరావతి: ఏపీలో సోమవారం నుంచి స్కూళ్లు పునఃప్రారంభం కానున్నాయి. అయితే భానుడి భగభగలు ఏమాత్రం తగ్గకపోవడంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వడగాల్పులు, ఉష్ణోగ్రతల తీవ్రత దృష్ట్యా ఒంటిపూట బడులు నిర్వహించనున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. ఈ నెల 17వ తేదీ వరకు ఒంటిపూట బడులు ఉంటాయని, ఉదయం 7.30 నుంచి 11.30 గంటల వరకు స్కూళ్లు నిర్వహించాలని ఆదేశాలిచ్చింది. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు ఈ నిబంధన వర్తించనుంది. జూన్ 19 నుంచి విద్యా ప్రణాళిక షెడ్యూల్ ప్రకారం బడులు పూర్తిస్థాయిలో నడుస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.



## ఢిల్లీ 'మహార్యాలీ ' లో కేంద్రంపై నిప్పులు చెరిగిన కేజ్రీవాల్

న్యూఢిల్లీ : ఆర్డినెన్స్‌ను వ్యతిరేకిస్తూ ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కేంద్రంపై నిప్పులు చెరిగారు. ఆదివారం ఢిల్లీలోని రాంలీలా మైదానంలో ఆప్ మహార్యాలీ చేపట్టిన సంగతి తెలిసిందే. ఢిల్లీలో నియంతృత్వం నడుస్తోందని, లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్ జి)నే సుప్రీం అని మండిపడ్డారు. కేంద్రం ప్రవేశపెట్టిన ఆర్డినెన్స్ ఢిల్లీ ప్రజలను అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో ప్రజాస్వామ్యం లేదనడానికి ఈ ఆర్డినెన్స్ నిదర్శనమని అన్నారు. ప్రజలు ఎవరికి కావాలంటే వారికి ఓటు వేయవచ్చు కానీ, కేంద్రమే ఢిల్లీ నడిపిస్తుందని ధ్వజమెత్తారు. తాను దేశవ్యాప్తంగా పర్యటిస్తున్నానని, ఢిల్లీ ప్రజలు ఒంటరిగా లేరని తాను వారికి భరోసా ఇవ్వాలనుకుంటున్నానని అన్నారు.



# వారాహి యాత్రకి ప్రతి జన సైనికుడు తరలి రావాలి

## ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన కార్యదర్శి బుదిరెడ్డి శ్రీనివాస్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక బాలాజీ రెస్టారెంటులో ఏర్పాటు చేసిన సమావేశంకి వారాహి యాత్ర విజయవంతం నిమిత్తం జగ్గంపేట నియోజకవర్గం సమన్వయ కర్తగా పార్టీ నియమించిన వ్యక్తి అయిన గాజువాక నియోజకవర్గ ఇంచార్జి శ్రీ కోన తాతారావుని జగ్గంపేట నియోజకవర్గం హెడ్ కోటర్ లో నియోజకవర్గ నాయకులు సాధరంగా ఆహ్వానం పలకటం జరిగింది అనంతరం సమన్వయ కర్త కోన తాతారావు చేతుల మీదుగా వారాహి యాత్ర గోడప్రతిని ఆవిష్కరణ చేసి సైనికులును ఉద్దేశించి మాట్లాడుతూ మీనియోజకవర్గం నుండి బారిగా తరలివచ్చి వారాహి యాత్ర విజయవంతం చేయాలని మనందరం దానికి కృషిచేయాలన్నారు. దానికి కావాల్సిన పబ్లిసిటీ కార్యక్రమం లో భాగంగా నియోజకవర్గంలొ మరో రెండు రోజుల పాటు ఉంటానని అత్యధికముగా సైనికులు కార్యక్రమంకు వచ్చేందుకు అందరూ సలహాలు ఇవ్వాల్సిందిగా కోరారు యాత్ర విజయవంతం మనందరి బాధ్యత అని చెప్పారు%ొా% అనంతరం ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించడానికి, ప్రభుత్వ వైపల్యాలను ఎండగట్టడానికి మన రాష్ట్రంలో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలోని నియోజకవర్గాలలో జనసేన వారాహి యాత్ర ద్వారా అధ్యక్షుల వారు మన ముందుకు వస్తున్నారు అన్నారు. ముందుగా ఈ నెల 14వ తేదీన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ప్రత్తిపాడు నియోజకవర్గంలోని అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానంలో వారాహికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం రోడ్ షో ద్వారా సాయంత్రం కత్తిపూడి సెంటర్ కి చేరుకొని అక్కడ భారి బహిరంగ సభలో ప్రసంగిస్తారు అని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బుదిరెడ్డి శ్రీనివాస్ తెలియజేశారు. కానీ ఈ యాత్రను అడ్డుకోవడానికి ఈ ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో పెద్దాపురం, అమలాపురం పోలీస్ డివిజన్ల పరిధిలో సెక్షన్ 30 అమలు చేయడం విడ్డూరంగా ఉందని తెలియజేశారు. ఎవరెన్ని ఆటంకాలు సృష్టించిన వారాహి యాత్ర ఆగదని అన్నారు. షెడ్యూలు ప్రకారమే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వారాహి యాత్ర జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గ జనసేన నాయకులు పాల్గొన్నారు పాలిశెట్టి సతీష్, కిర్లంపూడి మండల అధ్యక్షుల ఉలిసి అయిరాజు, జగ్గంపేట మండల యువత అధ్యక్షుడు మొగిలి గంగాధర్, గోకవరం మండల మహిళా అధ్యక్షురాలు చల్లా రాజ్యలక్ష్మి, పువ్వుల శ్రీదేవి, తోరోతు శ్రీరామ్, జానకి మణికంఠ, ఆకుల నవీన్, పాము వీరబాబు, మేకా జాను, మాదాసు సాయి కుమార్ జనసైనికులు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత మధుమేహ వైద్య శిబిరానికి విశేష స్పందన



చీరాల, జూన్ 11, ప్రజాపాలన : చీరాల కొట్లబజారు నందలి, రామమందిరం వీధిలోని, అవోపా కార్యాలయంలో నిర్వహించిన ఉచిత మధుమేహ వ్యాధి శిబిరానికి విశేష స్పందన లభించింది. వ్యాధిగ్రస్తులందరికీ ఉచి తంగా రక్త పరీక్షలు నిర్వహించి, డాక్టర్ ఎస్.రాధా కృష్ణ చే వారి సందేహాలను నివృత్తిచేసి, వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సుమారు 70 మంది కి పైగా ఉచితంగా మందులు అంద జేశా మని, పబ్బిశెట్టి సత్యన్నారాయణ, అన్నపూర్ణమ్మ ల జ్ఞాపకార్థం, ప్రతినెలా 2వ ఆదివారం ఉచిత మధుమేహ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న ట్లు, అవోపా ప్రతినిధి మారుటూరి రాఘవేంద్రరావు తెలిపారు. కార్యక్రమంలో అవోపా అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ, కార్యదర్శి కోడూరి ఏకాం బరేశ్వర బాబు, కోశాధికారి పేర్ల వెంకటరామయ్య, మారుటూరి రాఘవేంద్రరావు, పబ్బిశెట్టి రాజేశ్వరరావు, బాపనపల్లి శివరామ కృష్ణప్రసాద్, పోలిశెట్టి శ్యామ సుందరరావు, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న తోడు చేయూతతో ఆర్థికంగా స్థిరపడాలి.- ఏపిఎం. సుబ్బారావు

చీరాల, జూన్ 11, నేటి మనదేశమ్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని, జగనన్న తోడు చేయూతతో, చిరు వ్యాపారులు ఆర్థికంగా స్థిరపడాలని, ఏపిఎం. జి.సుబ్బారావు పిలుపునిచ్చారు. జగనన్న తోడు పథకానికి సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించిన అనంతరం, నమోదు ప్రక్రియ వివరాలను వెల్లడించారు. చీరాల మండల సమాఖ్య ఆధ్వర్యంలో, జగన న్న తోడు కు అర్హులైన వారి పేర్లను నమోదు చేయటం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న చిరు వ్యాపారులకు, రు.10వేలు రూపాయ లు మంజూరు చేయ టం జరుగుతుందన్నారు. ఈ సంవత్స రం 613 మందికి టార్గెట్ గా ఇవ్వటం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న అర్హు లైన వా రందరికీ, మంజూరు చేయటం జరుగుతుందని, ఇందులో భాగంగా, చీరాల కెనరా బ్యాంకు వారికి, 150 అప్లికేషన్స్ ఇచ్చామన్నా రు. ఇప్ప టికి మూడు విడతలు గా మంజూరు చేశారన్నారు. మూడు విడతలకు గాను, 3100 మందికి మంజూరు చేయటం జరిగిందని, వీరికి ప్రభు త్వం కూడా వడ్డీ రిటర్న్ కూడా అందజేసిందన్నారు. నాలుగో విడత జగనన్న తోడు కి, అర్హులైన వారు గ్రామ సంఘం ఆధ్వర్యంలో, నమోదు చేసుకుని, ప్రభుత్వ సంక్షేమ పథక లబ్ధి పొందాలని కోరారు. నమోదు కార్యక్రమంలో ఏపిఎం.జి.సుబ్బారావు, కెనరా బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ ద్రాక్షాయ ణి, సీసీ సుబ్బారావు, వి. ఓ. ఏ లు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం గుద్దడంతో వ్యక్తి మృతి



గోకవరం ప్రజాపాలన జూన్ 10: గోకవరం మండలం కామరాజుపేట గ్రామానికి చెందిన బలిరెడ్డి వెంకటరమణను గుర్తు తెలియని వాహనం డీ కొట్టడంతో అక్కడకక్కడే మృతి చెందినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి ఆదివారం ఉదయం 5.30 గంటలకు మలిరెడ్డి వెంకటరమణను ఎల్లం చెరువు దగ్గరలో నడుచుకుంటు రోడ్డుపై వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం గుద్దడంతో అక్కడికి అక్కడే మృతి చెందాడని తెలియని. వాహనదారుడు వ్యాన్ ఆపకుండా వెళ్ళిపోయాడు తెలిపారు. వెంకటరమణకు. ఇద్దరు కుమార్తెలు ఉన్నారు వెంకటరమణకు 40 సంవత్సరాలు భార్య లోవలక్ష్మి ఫిర్యాదు మేరకు ఏ ఎస్ఐ రాంబాబు నాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీల సంక్షేమం పట్టని ఎమ్మెల్యేలు, మంత్రులు రాజీనామా చేయాలి



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ లోని దళిత, గిరిజన కులాల సంక్షేమం గురించి ఏ మాత్రం ఆలోచించని ఎస్సీ,ఎస్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చేయాలనీ ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షులు నక్కా కాంతారావు డిమాండ్ చేస్తున్నారు.డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ ఎంతో మంది కులవాదులు, బలవంతులైన నాయకులతో, అగ్రకుల సమాజంతో పోరాడి భారత రాజ్యాంగం భద్ధంగా రిజర్వేషన్ సాధించి పెట్టారు నాటి రిజర్వేషన్ ఫలితం గా లబ్ధి పొంది ఎమ్మెల్యే లు గా మంత్రులు గా నేడు పదవుల్లో వుంటూ కేవలం వారు వున్నా పార్టీలకు మాత్రమే బద్దులుగా మారి పార్టీ నేతల కనుసన్నుల్లో వెలుగుతూ తాము రిజర్వేషన్ ల వల్ల ఈ స్థాయికి ఇదిగామనే ఏది గామనే స్పృహ ను పూర్తిగా మర్చి పోవడం బాధాకరం ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ, ఎస్టీ. ల మీద అనేక అత్యా చారాలు మానసిక వేధింపుల, ఎస్సీ,ఎస్టీ, ఉద్యోగులపై జరుగుతున్న లైంగిక వేధింపులు,మహిళా ఉద్యోగుల పై పెరుగుతున్న వేధింపులు జరుగుతున్నప్పటికి ఎస్సీ,ఎస్టీ యాక్ట్ 1989నీరు గారి పోతుంది ఇది చాలా బాధాకరం ఈ లాంటి సంఘటనలు జరిగినపుడు వెంటనే స్పందించి బాధితుల కుటుంబాలకు వెన్నుదన్నుగా నిలిచి న్యాయం జరిగేలా కృషి చేయడం ప్రధమ కర్తవ్యముగా తీసుకోవాల్సిన ఎస్సీ,ఎస్టీ, ప్రజా ప్రతినిధులు తమ తమ బాధ్యతలను మరచి దళిత, గిరిజనుల మనో భావాలను అవహేళనకు గురియ్యేందుకు కారణం అవుతున్నారు అంబేద్కర్ మీ నుండి ఇదేనా కోరుకున్నది? ఇప్పటికైనా మారండి ఎస్సీ,ఎస్టీల ఓట్ల తో గద్దె నెక్కి అదే సామాజిక వర్గానికి చెంది ఎమ్మెల్యేలు మంత్రులు ఆధరించిన ప్రజలను విస్మరించడం సమంజసం కాదని హెచ్చరిస్తున్నాముఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ దళితులు పై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాల పై స్పందించి అంబేద్కర్ గారు రాజ్యాంగం బద్ధంగా మీకు పదవులను దళిత జాతికి చిత్త శుద్ధితోన్యాయం చేస్తారని అంబేద్కర్ గారు ఆశించారు కానీ మీరు అంబేద్కర్ గారి ఆశయాలను తుంగలో తొక్కిన మీరు వెంటనే రాజీనామా చేయాలనీ డిమాండ్ చేస్తున్నాను ఇప్పటికైనా నోరుతెరిచి దళిత జాతి పై జరిగిన సంకటనగా భావించి ఇకముందు ఇలాంటివి జరగకుండా చూడాలని,ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్బాపట్ల జిల్లా అధ్యక్షులునక్కా కాంతారావు కోరారు..

## ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం పోరాడుదాం



### APSEC కన్వీనర్ రమేష్ పట్నాయక్

గుంటూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యారంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం ఉద్యమించాలని AP విద్యా పరిరక్షణ కమిటీ కన్వీనర్ రమేష్ పట్నాయక్ పిలుపునిచ్చారు. AP విద్యా పరిరక్షణ కమిటీ సమావేశం ది 10.06.2023 న గుంటూరులో జరిగింది. ఈ సమావేశంలో APTF (1938) రాష్ట్ర పూర్వ అధ్యక్షులు K. సుబ్బారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహారావు, DTF రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణయ్య, PDSU జాతీయ కన్వీనర్ ఎం. రామకృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు యూ. గనిరాజు పాల్గొన్నారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం తూ. చా తప్పకుండా అమలు చేస్తూ విద్యారంగాన్ని నాశనం చేస్తుందని అన్నారు. పాఠశాలలను ముక్కలు చేయడమే కాకుండా, కి. మీ పరిధిలో 3,4,5 తరగతులను హై స్కూల్స్ లో విలీనం చేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా 5వేలకు పైగా ప్రాథమిక పాఠశాలలు మూత పడ్డాయని అన్నారు. డ్రాపఔట్స్ పెరిగాయని అన్నారు. రాష్ట్రంలో 50వేలకు పైగా టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పార్లమెంట్ సాక్షిగా మాట్లాడినా టీచర్ పోస్టుల భర్తీ కి ప్రభుత్వం పూనుకోవడం లేదని విమర్శించారు. తగినంత మంది టీచర్లు లేకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా అందుతుందని ప్రశ్నించారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశార్రు. అలాగే డార్విన్ జీవ పరిణామ చాప్టర్, మొఘలుల చరిత్ర, భగత్ సింగ్ చరిత్ర వంటి చారిత్రక, శాస్త్రీయ పాఠ్యంశాలను తొలగించడం దుర్మార్గమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తొలగించిన పాఠ్యంశాలను తిరిగి చేర్చాలని డిమాండ్ చేశారు. జూలై 8న విద్యారంగ సమస్యలపై విజయవాడలో పెద్ద ఎత్తున ధర్నా చేపడుతున్నామని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## అధికారులు మంచి పేరు తెచ్చుకోవాలి



భీమవరం, జూన్ 11 (ప్రజాపాలన ప్రతినిధి) : అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి ప్రజలలో మంచి పేరు తెచ్చుకోవాలని ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సూచించారు. బుట్టాయిగూడెం మండలం నుండి భీమవరం ఎంపీడీవోగా బదిలీపై వచ్చిన వెంకటలక్ష్మి, కొయ్యలగూడెం నుండి వీరవాసరం ఎంపీడీవో గా బదిలీపై వచ్చిన కుంజా జ్యోతి లు స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకున్నారని దీనిలో భాగంగా మండల పరిషత్ అధికారులు ప్రతి గ్రామాన్ని ప్రభుత్వ లక్ష్యం మేరకు అభివృద్ధి చేసే విధంగా క్షేత్రస్థాయిలో ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేయాలని సూచించారు. గ్రామాలలో డ్రైనేజీ, సిసి రోడ్లను పూర్తిస్థాయిలో నిర్మించడం జరుగుతుందని ఎంపీడీవో స్థానంలో ఉన్న అధికారులు ప్రతిరోజు గ్రామాలలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు మరింత వేగవంతంగా జరిగే విధంగా ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలని అయన ఆదేశించారు.

## మజ్జిగ చలివేంద్ర నిర్వహణకు దాతల చేయూత అభినందనీయం

### వాసవీ క్లబ్ ప్రతినిధి,ఆర్యవైశ్య ప్రముఖులు రాఘవేంద్రరావు




చీరాల,జూన్ 11, ప్రజాపాలన : జాండ్రపేటలో నిర్విరామంగా నిర్వహిస్తున్న, మంచినీరు మజ్జిగ చలివేంద్ర నిర్వహణకు, దాతల చేయూత అభినందనీయమని, వాసవీ క్లబ్ ప్రతినిధి , ఆర్యవైశ్య ప్రముఖులు మారుటూరి రాఘవేంద్రరావు అన్నారు. వాసవీ క్లబ్ జాండ్రపేట వారి ఆధ్వర్యంలో, గత 60 రోజుల నుండి, నిర్విరామంగా మంచి నీటి, మజ్జిగ చలివేంద్రాన్ని, దాతల సహాయ, సహకారాలతో నిర్వహిస్తున్నామన్నారు. వాసవి క్లబ్ కొనసాగిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా, ఆదివారం మజ్జిగ చలివేంద్రానికి దాతలుగా, మద్దాలి గోవిందరావు, సుహాసినీ లు వ్యవహరించి, తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. దాతలను వాసవి క్లబ్ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో వక్కలగడ్డ రామమోహనరావు, అధ్యక్షులు, తాతారామస్వామి, కార్యదర్శి, కనమర్లపూడి సుధీర్ గుప్తా, కోశాధికారి మారుటూరి రాఘవేంద్ర రావు, నాగరాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యల్లమంద గ్రామంలో ఇంటింటికి టిడిపి మేనిఫెస్టో......



పల్నాడు జిల్లా. నరసరావుపేట .జూన్ 11 (ప్రజాపాలన ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలు పురస్కరించుకొని రాజమండ్రి లో నిర్వహించిన మహానాడులో టిడిపి అధినేత చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో మేనిఫెస్టోను రిలీజ్ చేయడం జరిగింది. దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నరసరావుపేట టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ఇంటింటికి మేనిఫెస్టో కార్యక్రమాన్ని రూపొందించుకొని శనివారం దొండపాడు గ్రామంలో ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా నిలిచే ఎల్లమంద గ్రామంలో ఈరోజు ఇంటింటికి మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు భారీగా పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కడియాల రమేష్ సీనియర్ నాయకులు కడియాల వెంకటేశ్వరరావు యువ నాయకుడు కడియాల లలిత్ సాగర్ మరియు తెలుగు యువత జిల్లా అధ్యక్షులు కుమ్మెత కోటిరెడ్డి, వంశీ, రఫీ, నరసరావుపేట రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు తరలివచ్చారు.

## పుట్టిన జిల్లా చిత్తూరు కు సైతం బాబు వెన్నుపోటు..: మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి

ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి :చిత్తూరు జిల్లాకు కేంద్రం ఇచ్చిన నిధులను గత పాలనలో చంద్రబాబు పక్కదారి పట్టించి అధోగతిపాలు చేసాడు...7,400 కోట్లతో కండలేరు జలాశయం నుంచి శ్రీకాళహస్తి, తిరుపతి, మదనపల్లికి నీరందించే బృహత్తర పతకాన్ని చంద్రబాబు రద్దు చేసాడు... తిరుపతిలో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం కోసం బీసీసీఐ ముందుకొస్తే భూ సమస్య పరిష్కరించకుండా స్టేడియం ప్రతిపాదనను కూడా రద్దు చేసాడు.. హైదరాబాద్ తరహా కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేత తిరుపతిలో శంకుస్థాపన చేయిస్తే ఆ ప్రాజెక్టునూ టీడీపీ పక్కన పెట్టింది.. నిమ్జ్‌ను చిత్తూరు జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో ఏర్పాటు చేయాలనుకుంటే దాన్ని కూడా రద్దు చేసాడు. రాయలసీమ మీద లోకేష్ మొసలి కన్నీరు కారుస్తున్నాడు.

## ఉప్పలమ్మ తల్లి కొలుపు కార్యక్రమంలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జూన్ 11 ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని చిల్లకల్లు గ్రామంలో జగ్గయ్యపేట మండల సచివాలయాల కన్వీనర్ దొంగల జానకిరామయ్య పొ లంలో ఉప్పలమ్మ తల్లి, ఎల్లమ్మ తల్లి కొలుపు కార్యక్ర మంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను పాల్గొ న్నారు

## రాజీనామాను విరమించుకున్న మక్కపేట సర్పంచ్



జగ్గయ్యపేటజూన్10ప్రజాపాలన ప్రతినిధినియోజక వర్గ పరిధిలో వత్సవా యి మండలం మక్కపేట గ్రామ సర్పంచ్ గుడేటి సారమ్మ తన రాజీనామాను విరమిం చుకున్నారు.ఇటీవల కాలంలో గ్రా మంలో జరిగిన కొ న్ని అనివార్య కారణాలతో మనస్థా పానికి గురైన గు డేటి సారమ్మ రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభు త్వవిప్ సామినేని ఉదయభాను ఆదివారం నాడు త మ స్వ గృహంలో సర్పంచ్ గుడేటి సారమ్మతో మాట్లా డారు ఆమె మన స్థాపానికి గురికావడానికి దారితీసిన పరిస్థితులు మర ల పునరావృతం కాకుండా చూసు కుంటా మని హామీ ఇవ్వడం జరిగింది.దీనితో ఆమె తమ రాజీనామాను విరమించుకున్నట్లు ప్రకటించా రు.గ్రామపార్టీ అధ్యక్షు లు కనగల రమేష్ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్ర మంలో గ్రామ వైఎస్ఆర్సిపి నా యకులు త దితరులు పాల్గొన్నారు.

## 18 లక్షలతో చండీ రుద్ర హెూమం మండపం ఆధునీకరణ



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి :శ్రీకాళహస్తీశ్వరాలయంలోని చండీ రుద్రహెూమాలు నిర్వహించే మండపాన్ని 18 లక్షల వ్యయంతో ఆధునీకరణ పనులు నుశ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ప్రారంభించారు. ఆలయంలోనీ దక్షిణ గోపురం సమీపంలో కాళికాదేవి ఆలయంలో చండీ రుద్రహెూమాలులి లినిర్వహిస్తున్నారు రాహుకేతు క్షేత్రమైన శ్రీకాళహస్తి ఆలయంలో స్వామివారి కృప కోసం రుద్రాభిషేకంతో పాటు చండీ రుద్రహెూమాలు కూడాలి లినిర్వహించుకుంటూ భక్తులు స్వామి అనుగ్రహం పొందుతున్నారు. విశిష్ట హెూమ పూజలైన చండీ రుద్ర హెూమాలు నిర్వహించే మండపం లో ప్రస్తుతం 10 మంది కూర్చోవడానికిలి లిఇబ్బందికరంగా ఉండడం, హెూమాలు వేసినప్పుడు గాలి బయటకు వెళ్ళక ఇబ్బందిగా ఉండడం, ఉక్కబొత అధికంగా ఉండడం, అధిక మంది భక్తులు పాల్గొనే అవకాశాలు లేకపోవడం తదితర అంశాలను పరిగణలోకి తీసుకున్న శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మండపాన్ని ఆధునికరించాలని సంకల్పించారు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మండపాన్ని ఆధునీకరణ కు ఆమోద ముద్ర వేయించారు. 18 లక్షల రూపాయలు వేయం చేసి కాళికామాత ఆలయం నుంచి ప్రసాదాల తయారీ పోటు వరకు ఉన్న వివిధ మండపాలు అన్నిటిని ఒకటిగా చేసి మండపాన్ని విశాలంగా ఉండేలా ఆధునీకరణ పనులు చేపట్టారు. ప్రస్తుతం చండీ రుద్రహెూమాలు కలిపి ఒకటిగా చేస్తున్నారు. మండపం విస్తరణ అనంతరం చండీ యాగం రుద్ర యాగ హెూమాలు విరివిరిగా నిర్వహించే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నారు. మండపం ఆధునికరణ తర్వాత ఒకసారిగా 50 మంది వరకు జంటలు కూర్చొని ప్రశాంతంగా హెూమ పూజలు నిర్వహించుకునే విధంగా సదుపాయం కల్పిస్తున్నారు. ఈ పనులన్నిటిని 25 రోజులు లోపల పూర్తిచేసి చండీ రుద్ర హెూమాలు విడివిడిగా నిర్వహించుకుంటూ స్వామి అమ్మవార్ల కృప పొందే విధంగా ఆధునీకరణ పనులు చేపట్టినట్లు ఆలయ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. శక్తి స్వరూపిణిలు కాళికాదేవిలి, లిదుర్గామాత, జ్ఞాన ప్రసూనాంబ దేవి అనుగ్రహం కోసం చండీయాగాలు నిర్వహించుకోవచ్చు అని, అలాగే స్వామివారి కృపాకటాక్షాల కోసం రుద్రహెూమాలులి లినిర్వహించుకోవచ్చని వారి వారి జన్మదినాలు ఇతర ముఖ్యమైన రోజుల్లో ఈ యోగ హెూమ పూజలను నిర్వహించుకునే విధంగా సదుపాయం కల్పిస్తున్నట్లు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు వివరించారులి. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ అధికారులు మరియు కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు కొవ్వలి ఫౌండేషన్ అండ



నరసాపురం, జూన్ 11 (ప్రజాపాలన ప్రతినిధి) :ఆపదలో ఉన్న నిరుపేదలకు కొవ్వలి ఫౌండేషన్ ద్వారా తన వంతు సేవలు అందిస్తున్నానని కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు అన్నారు. పట్టణానికి చెందిన అబ్దుల్ పర్వీన్ గుండె సంబంధిత వ్యాధితో గత కొంతకాలంగా బాధపడుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన అబ్దుల్ పర్వీన్ వైద్యానికి అవసరమైన మందులను కొవ్వలి ఫౌండేషన్ ద్వారా ప్రతి నెల అందిస్తున్నారు. ఆదివారం రామ్మోహన్ నాయుడు తన నివాసంలో అబ్దుల్ పర్వీన్ కు మందులను అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సంపాదనలో కొంత మొత్తాన్ని ఇటువంటి సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నానని తెలిపారు. స్థోమత గల వారు సమాజానికి ఇటువంటి సేవలను అందించాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ సేవా భావంతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కొవ్వలి ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## సమిష్టిగా సమర్ధవంతంగా విధులు నిర్వహిద్దాం...: ఎస్పీ రవి శంకర్ రెడ్డి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూన్ 11 (ప్రజాపాలన ప్రతినిధి): సమిష్టిగా,సమర్ధవంతంగా విధులు నిర్వహిద్దాం – గౌరవ ముఖ్యమంత్రి గారి పర్యటనను విజయవంతం చేద్దాం – పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో బందోబస్తు విధులకు హాజరయ్యే పోలీస్ అధికారులు మరియు సిబ్బంది నిర్వర్తించవలసిన విధుల గురించి బ్రిఫింగ్ నిర్వహించిన ఎస్పీ . ఈ సందర్భంగా ఎస్పీ రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ ఇద్దరు అదనపు ఎస్పీలు,8 మంది డిఎస్పీలు,41 మంది సీఐలు,91 మంది ఎస్సైలు, 330 మంది ఏఎస్సైలు మరియు హెడ్ కానిస్టేబుళ్లు,502 మంది కానిస్టేబుళ్ళు,61 మంది మహిళా కానిస్టేబుళ్లు,244 మంది హెూంగార్డులతో కలిపి మొత్తం 1279 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో పాటు 125 మంది ప్రత్యేక బలగాల సిబ్బందితో కలిపి సుమారు 1400 మంది పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగినది. కావున పోలీస్ అధికారులు మరియు సిబ్బంది సమిష్టిగా విధులు నిర్వర్తించాలని అన్నారు. వీవీఐపిలు మరియు వీఐపీలు సంచరించే హెలిప్యాడ్,సభా ప్రాంగణము,రహదారి వెంబడి బందోబస్తు విధులు కేటాయించిన సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ,ఎటువంటి అవాంఛనీయ సంఘటన తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ కార్యక్రమానికి విచ్చేసే ప్రముఖులకు, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తగిన జాగ్రతలు తీసుకుంటూ,వారి వాహనాలకు కేటాయించిన పార్కింగ్ స్థలాల గురించి వారికి తెలియపరచాలి.పోలీస్ అధికారులు మరియు సిబ్బంది మీకు కేటాయించిన స్థానాల్లోనే విధి నిర్వహణ లో ఉంటూ, ఎక్కడైనా ఏవైనా ఇబ్బందులు తలెత్తినప్పుడు వెంటనే మీ పై అధికారుల దృష్టికి తీసుకువచ్చి త్వరితగతిన సదరు సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీవీఐపి మరియు వీఐపీ రాకపోకలు సాగించే మార్గాల్లోని గృహసముదాయాల్లోని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలి.ప్రతిఒక్కరితో మర్యాదపూర్వకంగా మెలగాలి. పర్యటన ముగిసే వరకు అందరూ అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలి. తదనంతరం హెలిప్యాడ్ నుండి సభ ప్రాంగణమునకు పోవు మార్గాల్లో చేసిన భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించి,రేపటి వీవీఐపి పర్యటనకు సంబంధించి కాన్వాయ్ రిహార్షల్స్ ను స్వయంగా పాల్గొని,పరిశీలించారు.ఈ కార్యక్రమంలో క్రైమ్ అదనపు ఎస్పీ ఎస్ కె చంద్రశేఖర్ , ఏఆర్ అదనపు ఎస్పి డి రామచంద్ర రాజు , డీఎస్పీలు బి. ఆదినారాయణ , కె.వి మహేష్ , రవిచంద్ర , పల్లపు రాజు ,%ూ.ఖ%. షర్ఫుద్దీన్ , ఏ ఆర్. డి ఎస్ పి చిన్ని కృష్ణ , మరియు ఇతర డి ఎస్ పి లు,సీఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలోనే బీసీలకు గుర్తింపు వచ్చింది



పల్నాడు జిల్లా . నరసరవుపేట. జూన్ 11 (ప్రజా పాలన ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీలోనే బీసీలకు గుర్తింపు వచ్చిందని బీసీలందరూ ఏకమై రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడ ను చేయాలని బీసీ నాయకులు తెలిపారు. ఆదివారం పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా బిసి సెల్ అధ్యక్షులు మున్నా రాంబాబు అధ్యక్షతన టిడిపి రాష్ట్ర బిసి సాధికారిత సమితి సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టిడిపి జాతీయ క్రమ శిక్షణ కమిటీ సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి తురకా వీరస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుంటుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ బీసీలలో ఉన్న ప్రతి ఉపకులాల వారిని చైతన్య పరచటానికి, సామాజికవర్గాల వారీగా షెడ్యూలు విడుదల చేయడం జరిగిందని, అంతేగాక జిల్లా లో ఉన్న ఏడు నియోజకవర్గాలలో ఉప కులాలలో పార్టీ ప్రతిష్టత కోసం పార్టీ మేనిఫెస్టో గురించి పార్టీ బలోపేతానికి కార్యచరణ రూపొందించడం జరిగిందని తెలియజేసారు. రేపు రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించి చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిగా గెలిపించే విధంగా, బీసీలు అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ద్వారానే బీసీలకు ఒక గుర్తింపు వచ్చిందని, తెలుగుదేశం పార్టీ తోనే బిసిల సంక్షేమం అభివృద్ధి సాధ్య అవుతుందని అన్నారు. మొట్టమొదటి సారిగా అన్న నందమూరి తారకరామారావు స్థానిక సంస్థల్లో రిషర్వేషన్ ఏర్పాటై చేసి, రాజ్యాంగ బద్దమైన అవకాశాన్ని బిసిలకు కల్పించారన్నారు. వారి యొక్క ఆలోచనలకు అనుగుణంగా చంద్రబాబు 34 శాతం రిజర్వేషన్ ని ఏర్పాటు చేస్తే, వైసిపి ప్రభుత్వం వచ్చాక 24 శాతం కి కుదించటం వలన, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి బిసి సామాజికవర్గానికి సంభంధించిన సుమారు 16,800 మంది రాజ్యాంగ పరమైన పదవులను కోల్పోవటం జరిగిందన్నారు. బిసి సబ్ ప్లాన్ కు సంబంధించిన సుమారు 75 వేళా కోట్ల రూపాయలను వైసిపి ప్రభుత్వం దారి మల్లించటం జరిగిందన్నారు. ఈ వైసిపి ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి బిసిలనే టార్గెట్ చేసి వారి పై దాడులు, హత్యలు, హత్యాచారాలు, హింసాత్మక మైనటువంటి సంఘటనలకు గురవుతున్నారని తెలియజేసారు. కాబట్టి బిసిల అందరూ ఐకమయిత్యంగా వైసిపి ప్రభుత్వం అవలంభిస్తున్న బిసి సామాజికవర్గ ప్రజావ్యతిరేక విధానాలని ప్రజల్లోకి తీసుకువెళ్లి, తెలుగుదేశం పార్టీ ని బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సాధికార సమితి కన్వీనర్లు గుర్రపు శాల రామకృష్ణ, తుపాకుల అప్పారావు, ప్రత్తిగుడుపు ప్రసన్నాంజనేయరాజు, రాష్ట్ర బిసి సెల్ కమిటీ సభ్యులు నల్ల మేకల వెంకటేశ్వర్లు, మద్దిరాల గంగాధర్, మూస్యం శ్రీనివాసరావు, రాష్ట్ర బిసి సాధికారిక సమితి సభ్యులు దామర్ల మనోహర్, సంబోజు వేణు, గుంజి అంకమ్మరావు, బిసి సాధికారిక సమితి జిల్లా కన్వీనర్లు ముప్పన వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, షేక్ సిద్దయ్య, బిసి నాయకులు కొన్నపాటి సంజీవరావు, మంచి రామరాజు, మోదుగుల చంద్రశేఖర్, కటికల నాగరాజు, పల్లపు వెంకటేశ్వర్లు, పల్నాడు జిల్లాలో ఉన్న బీసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 12, జూన్ 2023

## కొంచెం సిగ్గుగా ఉంది కామ్రేడ్స్!

ఈమధ్య వచ్చిన ఒక వార్త నన్ను ఆకర్షించింది. అనంతపురం జిల్లాలో 2004లో హత్య గావించబడిన తగరకుంట ప్రభాకర్ కుటుంబ సభ్యులు ఆయన కూతురు శ్రావణి ఆధ్వర్యంలో తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని కల్సి తమ కుటుంబాన్ని ఆదుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబంలోని ఆరుగురు పిల్లల్ని ఎన్టీఆర్ మోడల్ స్కూలులో చదివించారని, అందులో నలుగురు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్నారని, తాను బెంగుళూరులో ఉద్యోగిగా వున్నానని శ్రావణి తెలిపారన్నది ఆ వార్త సారాంశం. పార్టీ కార్యకర్తలు చనిపోయినప్పుడు, వారి కుటుంబాల్ని ఆదుకుంటామని చంద్రబాబు నాయుడు, లోకేష్ భరోసా ఇస్తుంటారు. ఈ మాటలు కపటమని అనుకునేవాడిని. ఈ వార్త చూసిన తర్వాత నేను కొంత సమాచారం సేకరించుకున్నాను. కుటుంబ పెద్దల్ని పోగొట్టుకున్న వందలమంది పిల్లల్ని సాకుతూ, చదివిస్తూ పర్యవేక్షిస్తున్న నారా భువనేశ్వరి, లోకేష్‌పై గౌరవం పెరిగింది. వారూ ఆ పార్టీ అభినందనీయులు. అయితే అదే సమయంలో కొంచెం సిగ్గుగా కూడా అన్పించింది. ఎందుకంటే మా కమ్యూనిస్టు మిత్రులు తెలుగుదేశం పార్టీ, దాని నాయకత్వం బూర్జువా, భూస్వామ్య వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నదని, వారి ప్రయోజనాల పరిరక్షణకే పనిచేస్తుందని వ్యాఖ్యానిస్తుంటారు. ఇందులో నిజానిజాల సంగతి అలా ఉంచుదాం. కానీ శ్రామికవర్గ ప్రయోజనాల కోసం పనిచేస్తూ, భూస్వాముల చేత, పోలీసుల చేత, అధికార పార్టీ వాళ్ల చేత చంపబడిన కార్యకర్తల కుటుంబాల పట్ల మన ఎర్రజెండా పార్టీలెప్పుడైనా బాధ్యత తీసుకున్నాయా? సోవియట్ యూనియన్ బతికున్న రోజుల్లో ఉన్నత విద్య కోసం అక్కడకు పంపబడ్డ వందలమంది విద్యార్థుల్లో అమరుల పిల్లలెందరో, సాదాసీదా కార్యకర్తల పిల్లలెందరో, పార్టీ నాయకుల పిల్లలెందరో వెల్లడించగల ధైర్యం మనకు ఉన్నదా? ఆంధ్ర రాష్ట్ర కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన, రెండుసార్లు శాసనసభ్యునిగా ఉన్న పులుపుల శివయ్య కూతురు వినుకొండ పట్టణ వీధుల్లో అడుక్కుంటూ మరణించింది. ఇదే పరిస్థితి ఒకనాటి శాసనసభ్యుడు గోవిందప్ప భార్యది. పదిహేనేళ్లు శాసనసభ్యునిగా ఉన్న ఉప్పల మల్సూరు చెప్పులు కుట్టి జీవిస్తూ తన 180 నెలల జీతమంతా పార్టీకే ఇచ్చాడు కదా! కనీసం ఆయనకి చిన్న ఇల్లు ఏర్పాటు చేయలేకపోయారెందుకు? పార్టీ కోసం పనిచేసి చివరి రోజుల్లో వెయ్యా రెండు వేల రూపాయల కోసం అర్థించే అనేకమంది కమ్యూనిస్ట్ కార్యకర్తల్ని నేను చూశాను. మాలాంటి వారు కొద్దో గొప్పో చేస్తే సరిపోయే సహాయం కాదు కదా ఇది! ఆయా పార్టీలు ఆ బాధ్యతను తీసుకోవాలి కదా!అసలు అమరవీరుల విషయంలో మరో వికృత కోణం కూడా వుంది. 1964లో పార్టీ చీలిన తర్వాత తమతో ఉన్న వారే అమరవీరులనే తత్వం ఒకటి ఉంది! సీపీఐ నుంచి తమతో బయటకొచ్చినవారే అమరవీరులనే ఆలోచన సీపీఎంను వీడలేదు. 1968 తర్వాత నక్సలైట్ల వైపు వెళ్లిన వారు గతంలో వారెంత గొప్ప ఉద్యమకారులైనా వారిని ఇద్దరూ గుర్తించరు. నక్సల్ గ్రూపులు కూడా సీపీఐ, సీపీఎం నాయకులు ఉమ్మడి పార్టీలో ఎన్ని త్యాగాలు చేసినవారైనా వారి ఊసే ఎత్తరు. 68%--%70ల కాలంలో చనిపోయిన నక్సలైట్లే ఆయా గ్రూపులందరికీ అమరులు. ఆ తర్వాత వారి వారి చీలికల నేపథ్యంలో ఏ కారణం చేత చనిపోయినా వారిని ప్రస్తావించరు. మరో విషయం కూడా గుర్తించాలి. అమర వీరులంటే కేవలం చంపబడ్డవాళ్లే కాదు. తమ యావత్ శక్తిని ప్రజలకోసం ఖర్చుచేసి అనారోగ్యం, వృద్ధాప్యం కారణాలతో చనిపోయినవారు కూడా అమరవీరులే. వీరిలో ఎక్కువమంది ఆస్తిపాస్తులన్నీ ఉద్యమం కోసం వెచ్చించినవారే. సీపీఎం నుంచి చీలి నక్సల్‌బరి ప్రభావంతో శ్రీకాకుళం వెళ్లిన వందలమంది కార్యకర్తలు ఎవ్వరూ తమ కుటుంబాల్ని పట్టించుకోలేదు. కుటుంబాన్ని గురించి ఆలోచించటమే రివిజనిజం అని ఆనాటి మజుందార్ అనుచరులు ప్రవచించారు. అలా ప్రవచించిన వారిలో ఎక్కువమంది ద్రోహులుగా మారి, 'జనజీవన స్రవంతి'లో కల్సి ఆనందంగా జీవించారు. వీరి ప్రవచనాలు నమ్మిన కార్యకర్తలు చెట్టుకొకరు పుట్టకొకరు అయ్యారు. పీపుల్స్‌వార్, జనశక్తి గ్రూపులవాళ్లు భిన్నాభిప్రాయానికి చంపటమే పరిష్కారంగా ప్రవర్తించి అనేకమందిని పొట్టనపెట్టుకున్నారు. ఇవన్నీ సరే, ఎప్పుడైనా తమ ఒకనాటి సహచరులైన అమరుల కుటుంబాలు ఎక్కడున్నాయో, ఎలా ఉన్నాయో ఎవరైనా ఆలోచిస్తున్నారా? పార్లమెంటు సభ్యునిగా, రెండుసార్లు ప్రతిపక్ష నాయకునిగా వున్న తరిమెల నాగిరెడ్డి తన జీవితకాలంలో విమానం ఎక్కలేదు. తనతోపాటు మరో సహాయకుడు వస్తే డబ్బు ఖర్చువుతుందని ఒంటరిగా కలకత్తా వెళ్లి రైల్లో గుండెపోటు రావటంతో చంద్ర పుల్లారెడ్డి అనామకంగా చనిపోయారు. 60%--%70 దశకాల్లో సుందరయ్య, రాజేశ్వరరావు ఇతర అగ్రనాయకులంతా తరచూ బెడ్డింగ్ మోసుకుంటూ బెజవాడ రైల్వేస్టేషన్‌లో కనపడేవారు. పీసీ జోషి జీవిత కాలమంతా మూడవ తరగతి పెట్టెలో కూర్చునే దేశమంతా పర్యటించారు. ఇప్పుడు ఎవరైనా కేంద్ర నాయకుల్ని రైళ్లలో వెళ్లటం కాని, రాష్ట్ర నాయకుల్ని బస్సుల్లో వెళ్లటం కాని చూస్తున్నామా? లక్షలు ఖర్చుపెట్టటానికి వెనుకాడని మిత్రులారా! అనాథలైన సహచరుల కుటుంబాల్ని గూర్చి కూడా కొంచెం ఆలోచించండి. కోట్ల విలువైన భవనాలు, ఆస్తులు ఉన్న మనం, టీవీ ఛానళ్లు పెట్టటానికి 60%--%70 కోట్ల రూపాయల్ని ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే వసూలు చేయగలిగిన మనం... అమరుల పిల్లల కోసం ఒక మోడల్ స్కూలు నడపలేమా? కుటుంబాల సంరక్షణ అలా వుంచుదాంబీ అసలు తెలుగునేలపై అమరవీరులెందరు, వారి కుటుంబాల ప్రస్తుత స్థితిగతులేమిటనే లెక్క తెలుగు రాష్ట్రాల్లో ఏ ఎర్రజెండా పార్టీ అయినా చెప్పగలదా? తెలంగాణ పోరాటంలో నాలుగు వేలమంది అమరులయ్యారని పదే పదే వల్లెవేస్తాం కదా! ఎవరైనా ఆ జాబితాను తయారుచేసే ప్రయత్నం చేశారా? మన కార్యకర్తల కోసం ప్రాణాలర్పించిన అమాయక ఆదివాసులు ఎవరో మనకు తెలుసా? 1943 మార్చి 28న ఉరి తీయబడిన కయ్యూరు రైతు కామ్రేడ్స్ గుర్తున్నారా? చివరి కోరిక కోరుకోమంటే, తమ కుటుంబ సభ్యుల్ని గాక ఆనాటి కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి పీసీ జోషిని చూడాలని వారు కోరుకున్నారు. అక్కడికెళ్లిన జోషి 'మీ కుటుంబాల్ని శ్రద్ధగా చూస్తాం' అని వారికి భరోసా ఇచ్చారు. పార్టీ కార్యకర్తలు చనిపోయిన ప్రతి సందర్భంలోనూ మన నాయకులు ఇదే రకమైన హామీ ఇస్తూనే ఉన్నారు. అందులో కొన్నయినా మనం నిలబెట్టుకున్నామా?

# విలక్షణం జె.ఎస్ వ్యక్తిత్వం

## నేడు జెట్టి శేషారెడ్డి వర్ధంతి



జె.ఎస్ అనే రెండక్షరాలు ఎంత మరిచిపోదామనుకున్నా సాధ్యంగాని అక్షరాలు. ఆయన మనల్ని విడిచిపోయి 13 ఏళ్లు గడుస్తున్నా నిరంతరం వెంటాడుతూనే వున్న అక్షరాలు. మనకెందరో జీవితంలో తారస పడుతుంటారు. వారిలో కొందరు మనల్ని ఉత్తేజితుల్ని చేసిన వాళ్లు కావచ్చు. కొందరు మనలో భావోద్వేగాల్ని రగిలించి వుండొచ్చు. కొందరు మనల్ని చెయ్యిబట్టి నడిపించి ఉండొచ్చు. కొందరి మాటలు నిరంతరం మనల్ని మనం శోధించుకునేవీ, ప్రశ్నించుకునేవీ కావచ్చు. కొందరితో కాలక్షేపం సైతం కొండంత తృప్తిని ఇవ్వొచ్చు. కొందరి నుంచి ఎంత నేర్చుకున్నా నేర్చుకోవాల్సింది మిగిలే వుండిపోవచ్చు. ఇవన్నీ ఒకే దగ్గరికి చేరిస్తే ఆయన జె.ఎస్ (జెట్టి శేషారెడ్డి) అవుతాడు. ఎప్పుడు మాట్లాడినా మళ్ళీ మళ్ళీ ఆయనతో మాట్లాడాలని పించడమే ఆయన గొప్పదనాల్లో కల్లా గొప్పదనం. ఎక్కడా భేషజం వుండదు. ఎన్నడూ రాజీ ఉండదు. ఎప్పుడూ పాతదే కనపడదు. ఆత్మీయతతో కట్టిపడేస్తూ అంతర్మధనానికి నెట్టేవి ఆయన మాటలు. ఆయనతో విభేదించినా, వాదించినా చివరికి ఓడిపోయినా ఒకే తృప్తి, ఆనందం కలిగేవి. ఇలా ఎంతైనా ఆయన వ్యక్తిత్వాన్ని గురించి చెప్పుకోవచ్చు. కానీ మనం ఉద్యమాల్లో వున్న వాళ్ళం. ఏదో ఒక వసంత కాల సుప్రభాతం వస్తుందనీ, మనం వెదజల్లిన విత్తనాలు మొలకెత్తి, మహావృక్షాలై పుష్పించి, మరో ప్రపంచపు సుగంధాలు విరజిమ్ముతాయని నమ్ముతున్న వాళ్ళం. దీనికి సిద్ధాంతం, నిర్మాణం ప్రాణమని విశ్వసిస్తున్నవాళ్ళం. ఇలాంటి మనకు ఆయన ఏమిచ్చి వెళ్లారు అనేది సూటిగా మాట్లాడుకోవాల్సిన తరుణమిది.

**చివరి దాకా ప్రజలతో మమేకం**

ఒకసారి బొలీవియా గురించి చర్చ జరుగుతూ ఉంది. ఆదిమ తెగల లాంటి అట్టడుగు స్థానిక తెగలకు భూమి పంచడాన్ని గురించి జె.ఎస్ ప్రస్తావిస్తున్నారు. ఆ ప్రజల కష్టాల్ని, వారి పోరాటాలని వివరిస్తున్నారు. అంతే ఆయన కళ్ళలో తళుక్కున నీళ్లు తొణికాయి. వాటిని కనిపెట్టీ పెట్టకముందే దాచేసుకుని చెప్పాల్సింది చెబుతూ పోతున్నారు. ఎక్కడి బొలీవియా? ఎక్కడి స్థానిక తెగలు? వారికి భూములు ఇస్తే జె.ఎస్ కు ఎందుకింత ఆనందం? వారి కష్టాలు చెబుతుంటే ఆయనకెందుకంత భావోద్వేగం? పేదల పట్ల ఈ ఆర్ద్రతే ఆయన్ను జీవితాంతం నడిపించి వుంటుందనుకుంటాను. ప్రజా వైద్యవృత్తికి అంకితం చేసి వుంటుందనుకుంటాను. పేదల్ని ప్రేమించడం, వాళ్ళ కడగండ్లకు చలించిపోవడం, వాళ్లకే చిన్న మంచి జరిగినా మురిసిపోవడం ప్రతి ఉద్యమకారుడికి వుండాల్సిన ప్రాథమిక లక్షణాలన్పిస్తుంది.

జె.ఎస్ నిరంతర పాఠకుడు. జ్ఞాన పిపాసి. మేధావి. ఇంకా ఇంకా ఆయన ఎన్నైనా కావచ్చు. కానీ ప్రజలతో మమైకత్వం మాత్రం ఆయన చివరి క్షణాల దాకా వదులుకోలేదు. ప్రజా వైద్యుడిగా ఆయనకా అవకాశం చిక్కింది. ఎదురుగా కూర్చున్న పేద రోగి నాడి పట్టుకొని ఆయన ప్రజల నాడిని తెలుసుకొన్నవాడు. వైద్యాన్ని దీనికి ఒక అవకాశంగా మలుచుకునేవాడు. వాళ్ళ మనిషిగా వాళ్ళ భాషలో మాట్లాడేవాడు. వాళ్ళ నుంచి వినేవాడు. వాళ్లతో అనుబంధాన్ని పెంచుకునే వాడు. ఎప్పుడూ సాధారణ జనానికి దూరం గాకుండా జాగ్రత్తపడేవాడు. మనం టీబికి మందులిస్తాం, ఆహారం ఎవరు పెడతారు? అని అనుభవం నుంచే సిద్ధాంతాన్ని అన్వయించుకునేవాడు. జె.ఎస్ సిద్ధాంత నిబద్ధత లోని అసలు రహస్యం ఇదే !

**అపార జ్ఞాన తృష్ణ**

తన అనుభవాల్ని ఆయన సమకాలీన ప్రపంచానుభవాలతో నిరంతరం సరిచూచుకునేవాడు. అందుకోసం ఎక్కడెక్కడివో చదివేవాడు. అందరితోనూ సంబంధాలు పెట్టుకొని వారి నుంచి తెలుసుకొనేవాడు. ఎక్కడా వెనకబడేవాడు కాదు. అందుకోసం ఆధునిక సమాచార సాంకేతిక విజ్ఞానాన్ని ఒడిసి పట్టుకొనేవాడు. అప్పుడాయనకు వయస్సేమీ అడ్డం రాలేదు. వేకువనే లేచి, ఇంటర్నెట్లో ప్రపంచమంతా గాలించి, మంచిని వేరుచేసి, దుర్మార్గాలని దూరం చేసి, పది మందికి మెయిల్ చేసి వైద్యానికి ఉదయం 6 గంటలకల్లా సిద్ధమయ్యేవాడు. అంతటి జ్ఞాన తృష్ణ ఆయనది. అయితేనేం? ఆయనెప్పుడూ నాదే చివరి మాట అనే వాడు కాదు. ఎన్నో వాదాలు ఆయనతో చేసే అవకాశం నాకు వచ్చింది. ఓపిగ్గా వింటాడు. అంతే ఓపిగ్గా తన వాదన కూడా వినిపిస్తాడు. ఎదుటివారి వాదనను కూడా వాదంగా స్వీకరిస్తాడు. అలా వాదించే హక్కును గౌరవిస్తాడు. సమావేశాల్లో చర్చల్లో ఈ ప్రజాస్వామిక లక్షణం చాలా కష్టమైన పని. మేధావులకు, నాయకులకు మరీ కష్టమైన పని. అందుకే జె.ఎస్ తో పోట్లాడితే చిరాకు వేసేది కాదు. ముచ్చట వేసేది. కొంతకాలం గడిచాక సిగ్గేసేది. ఒడిలో పడుకొన్న బిడ్డ కాళ్లు చేతులతో తన్నుతుంటే, లాలిస్తూ ముచ్చట పడే తల్లి ప్రతిరూపం శేషారెడ్డిలో కనిపించేది.

**పదునెక్కిన కత్తి వాదర !**

జె.ఎస్ చాలా మృదుస్వభావి. ఎప్పుడూ నవ్వుతూ కనపడేవాడు. ఆయన కనిపిస్తే, పలికితే, చెయ్యి పట్టుకుంటే తీయగా ఉండేది. కానీ ఆయన అత్యంత కఠినుడు కూడా. ఎప్పుడూ ఎంత సరళంగా ఉంటారో పాలసీల దగ్గరకొచ్చేటప్పటికి ఆయనంత కరుగ్గా మారి పోయేవాడు. ఇక రాజీ పడే ప్రశ్నే లేదు. ఎవరినీ లెక్క చేయడు. ఏ ములాజా పెట్టుకోడు. తాను ఎంత ఒంటరి అయినా కూడా పట్టించుకోడు. 'కత్తి వాదర పదునుగా ఉంటేనే పనికొస్తుంది. లేకుంటే తుప్పుపట్టి పోతుంది' అనిపించేది జె.ఎస్ ని అలాంటి సందర్భాల్లో చూసినప్పుడు. ఎక్కడో ఒకచోట రాజీపడడం, విసిగిపోవడం, నిరాశపడడం, తటస్థతతో సరిపెట్టుకోవడం, మౌన ధారణ చేయడం జె.ఎస్ నిఘంటువులో లేని మాటలు. అదే సందర్భంలో మెజారిటీ అభిప్రాయానికి ఆయన అంతే వినయంగా ఒదిగిపోయేవాడు. ఒక్క అడుగు అటూ ఇటూ వేసే వాడు కాదు. జె.ఎస్ ఓ స్పష్టమైన ప్రాపంచిక దృక్పథానికి, సిద్ధాంతానికి ఈ రెంటినీ అంగీకరించే, నిర్మాణానికి జీవితాంతం కట్టుబడ్డ వ్యక్తి. జీవితంలోని ప్రతి అణువు దీనికి అంకితం చేసిన వ్యక్తి. అట్లని ఆయన ప్రపంచం చాలా చిన్నదనుకుంటే పొరపాటు. సాహిత్యవేత్తల నుంచి, సామాజిక వర్గాల నాయకుల దాకా...సాంకేతిక నిపుణుల నుంచి సంప్రదాయ పండితుల దాకా ఆయనకుండే సంబంధాలు కోకోల్లలు. తద్వారా ఆయన నమ్మిన సిద్ధాంతానికి ఓ ఆమోదం లభింపచేయగలిగాడు. ఎదుటివారిని అంగీకరించడం, గౌరవించడం పది మంది మనిషిగా చలామణి కావడం చాలా కొద్ది మంది ఉద్యమకారులకే సాధ్యం. వారిలో జె.ఎస్ ముందుండే వాడు.

**జన విజ్ఞాన వేదికకు దిక్సూచి**

అలాగే ఎన్ని సంస్థలతో, ఉద్యమాలతో ఆయనకు అనుబంధ బాంధవ్యాలు ఉండేవో చెప్పలేము. ప్రతి సంస్థలోను ఏదో ఆదర్శాన్ని ఆయన వెతుక్కునేవారు. ఆశించేవారు. అది రెడ్ క్రాస్ కావచ్చు, యు.టి.ఎఫ్ కావచ్చు, సైన్స్ ఉద్యమం కావచ్చు. యు.టి.ఎఫ్ నుంచి ఆయన చాలా ఆశించాడు. గ్రామాల్లో ఉంటారని, పాఠాలు చెప్పే వారిని, ఆలోచనాపరులని, సంఘటిత పడ్డవారని, లోకానికి ఇంతకంటే పనికొచ్చే వాళ్ళు ఎవరుంటారని ఆయన టీచర్లను, వారి ఉద్యమాన్ని ఎంతో ప్రేమించాడు, గౌరవించాడు. ఇక జన విజ్ఞాన వేదిక ఆయన చేతుల్లో పుట్టింది, ఎదిగింది. అక్షర దీపం మేము చేపట్టినప్పుడు, అది సారా వ్యతిరేక ఉద్యమంగా ప్రభంజనమైనప్పుడు జె.ఎస్ ఎంత ఆనందించాడో, ఎంత ప్రోత్సహించాడో చెప్పలేను. 'న్యూ ఎకనామిక్ పోలసీ, ఇట్స్ ఇంపాక్ట్ అండ్ ఇంప్లికేషన్' మీద 'జాతీయ సదస్సును మేము 1993 డిసెంబర్‌లో జరిపినప్పుడు 'హిందూ' సంపాదకులు ఎన్.రామ్ హాజరయ్యారు. ముగ్ధులయ్యారు. 'జెవివిని చూచి నేర్చుకోండి' అని తమిళనాడు సైన్స్ ఫోరంకు సలహా ఇచ్చారు. నిజానికి ఈ ఆలోచన, ప్రాణాళిక, వనరుల సేకరణ, వక్తల గుర్తిం పు ప్రతి ఒక్కటీ జె.ఎస్ దే. ముప్పై ఏళ్ల ఆనాటి వక్తల మాటలన్నీ నేడు అక్షర సత్యాలయ్యాయి. జె.ఎస్ ది అంత దూరదృష్టి . చివరిగా ఒక మాట. మనకంటే చిన్నవాళ్లతో, సమానమైన వాళ్ళతో సాన్నిహిత్యం నెరపడం చాలా సులభం. అందులో మన ఆధిపత్యాన్ని వీలున్నప్పుడల్లా ప్రదర్శించుకునే వీలుంటుంది. కానీ మనకంటే పెద్దవాళ్లతో, గొప్ప వాళ్ళతో సాన్నిహిత్యమే మనమెంత అల్పులమో అడుగడుగునా అంచనా వేసుకునేందుకు అవకాశం కల్పిస్తుంది. మధ్యతరగతి బుద్ధిజీవులకు ఎప్పటికప్పుడు తమ 'ప్రతిభా పాటవాల' పరిమితుల్ని గుర్తు చేసే ఒక వ్యవస్థ తప్పనిసరి అవసరమనిపిస్తుంది. జె.ఎస్ రూపంలో మాకు ఆ అవకాశం దక్కింది ఒళ్ళు దగ్గర పెట్టుకునేలా చేసింది.

# మట్టి పరిమళాల మన పద్యం

'టపటపటప చెమటబొట్లు తాళాలై పడుతుంటే..కరిగి కండరాల నరాలే స్వరాలు కడుతుంటే పాట పనితోనే పుట్టింది. పనిపాటతోనే జతకట్టింది.' అంటూ పాట పుట్టుకను వర్ణిస్తారు సుద్దాల అశోక్‌తేజ. తెలంగాణ సాహిత్యమంతా మట్టిగర్భంలో నుంచి పుట్టిందే. తెలంగాణలో కవులే లేరన్నందుకు సురవరం ప్రతాపరెడ్డి ఏకంగా 354 మంది కవులతో గోలకొండ కవుల సంచికను తీసుకువచ్చారు. తెలంగాణ రైతాంగ పోరాటం మొదలు నిన్నటి మలిదశ ఉద్యమం వరకు ప్రతిదశలోనూ సాహిత్యమే ముందు వరుసలో నిలిచింది. అది పాటైనా, కవిత్వమైనా, కథ అయినా అన్నీ ఉద్యమం చుట్టే పరిభ్రమించాయి. స్వరాష్ట్రంలో మన సాహిత్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నది. తెలంగాణ తేజోమూర్తుల పేరుమీదా పురస్కారాలను అందజేస్తున్నది. రాష్ట్రం అవతరించి పదేండ్లు పూర్తయిన సందర్భంలో ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు తెలంగాణ సాహిత్య దినోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహిస్తున్నది. ఈ సందర్భంగా కొంతమంది కవులు తమ కవితలతో తెలంగాణ అభివృద్ధికి నీరాజనాలు పలుకుతున్నారు.

కళ్లకు చూపు కూడా ఉండాలె
అసలు విషయాలను అడుగవలసినవాళ్ళనే అడుగాలె
ప్లాస్టిక్ బిందెడు నీళ్ళకోసం ప్రతిదినం పది ఫర్లాంగులు వెళ్ళే 'ఆమె ' ను
వాకిట్లో నిలబడి నీటిధారను చిమ్ముతున్న 'నల్లా ' గురించి అడగాలె
ఉప్పొంగే గంగను దోసిట్లో నింపిన భగీరథుని గురించి చెబుతుంది-
పూడుకుపోయిన వేల చెరువుల గురించి పచ్చని ఊరి పొలాలనడగాలె
కాకతీయులనాటి గొలుసుకట్టు చెరువులు పిల్లసముద్రాలై
ఎగిసెగిసిపడి తుళ్ళుతుండడం కనిపిస్తుంది
ప్రపంచమే అబ్బురపడ్డ 'మహా కాళేశ్వరం' ప్రాజెక్ట్ తో
600 మీటర్ల ఎత్తుకు ఎదురెక్కే గోదావరి నదిని అడుగాలె
దక్కన్ పీఠభూమిని ఈ దేశాన్ని పోషించే
అన్నంగిన్నెగా మార్చిన విజయగాథను
వినిపిస్తుంది
వందలవేల ఎకరాల్లో పండే లక్షల టన్నుల
ధాన్యరాసులను అడగాలె
నూటానలభై కోట్ల ప్రజలను పోషిస్తున్న
జీవధ్వజోన్నతిని చూపిస్తాయి-
కళ్ళూ, చూపూ ఉన్న కొందరు నికార్సయిన
మనుషులనడగాలె హైదరాబాద్ ఎక్కడుందని
ఆత్మను జెండాగా ఎగరేస్తూ గచ్చిబౌలీకి
వలసవచ్చిన అమెరికాను చూపిస్తారు
భర్తను కోల్పోయి దుఃఖసముద్రయై నిలబడ్డ ఒక ఒంటరి మహిళనడగాలె
ఈ ప్రభుత్వమిచ్చిన పిడికెడు ఊపిరితో ఆమె తలెత్తుకోవడం కనిపిస్తది
చిన్నవే మిణుకు మిణుకు నక్షత్రాలే ఐనా
కల్యాణ లక్ష్ములు, ఆసరా పెన్షన్లు, కేసీఆర్ కిట్లు,
కులవృత్తుల లక్షలు రైతు బంధులు, చదువుల అక్షరామృతాలు,
సాంకేతిక శిఖరోన్నతులు ఇవన్నీ.. కొత్త తరాలను సృష్టిస్తున్న సరికొత్త చరిత్రలు
ఢిల్లీ సుల్తాన్, బహమనీలు, కుతుబ్‌షాహీల, మొఘల్ , ఆసఫ్‌జాహీల
ఆరువందల తొంభై సంవత్సరాల రాక్షస అణచివేతలో
ప్రాణాలర్పిస్తూ సాయుధయై ఉద్యమించి ఉజ్జ్వలించి గర్జిస్తున్న
'అస్తిత్వ ' మహోన్నత శిఖరం .. మన తెలంగాణ
ఇప్పుడు మన తెలంగాణ శృతిచేసిన రుద్రవీణ .. ప్రళయిస్తున్న అగ్నిగర్భ




-ప్రొఫెసర్ రామా చంద్రమౌళి

## గోపయ్య స్వామి వారికి బంగారు తలపాగా నిమిత్తం ఒక లక్ష వేయినూటపదహారులు విరాళం అందించిన దివ్వ మల్లేశ్వరరావు లక్ష్మి



పెనుగంచిప్రోలు జూన్11ప్రజా పాలనప్రతినిధి: గ్రా మంలో వేంచేసి ఉన్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దే వస్థానం శ్రీ గోపయ్య స్వామి వారి బంగారు తలపాగా తయారు చేయు నిమిత్తం ఎన్టీఆర్ జిల్లా పెనుగంచి ప్రోలు మండలం మరియు గ్రామ వాస్తవ్యులు ప్రముఖ వ్యాపారస్తులు దివ్వెల మల్లేశ్వరరావు లక్ష్మీ దంప తుల కుమారుడు దివ్వెల సాయి కృష్ణ ఆషా గౌరీ దం పతుల కుమారుడు దివ్వెల ఆరవ్(యూఎస్ఏ)వారు ఒక లక్ష ఒక వేయి నూట పదహారు రూపాయలు ఆ లయ చైర్మన్ శ్రీ ఇంజం చెన్నకేశవరావు .ఆలయ కార్య నిర్వాహణాధికారి మరియు డిప్యూటీ కలెక్టర్ కె రమే ష్ నాయుడుల చేతుల మీదుగా అందజేశారు వారికి ఆలయ అధికారులు అర్చకులు వేద పండితులచే ఆ శీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసా దములు అందజేశారు.

## ఘనంగా రమేష్ రెడ్డి (చిట్టి) జన్మదిన వేడుకలు



వృద్ధాశ్రమంలో ని వృద్దులకు బట్టలు పంచిపెట్టిన కళ్యాణ్ మరియు జయరామ్. చౌడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి) జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పుంగనూరు వృద్ధాశ్రమం నందు రాజంపేట పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి కళ్యాణ్ మరియు TNSF నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జయరామ్ వృద్ధాశ్రమంలో వృద్దులకు బట్టలు పంచి పెట్టారు ఈ సందర్భంగా వృద్దులు మాట్లాడుతూ రమేష్ రెడ్డి గారు నిండు నూరేళ్ళ చల్లగా వుండాలని దీవించారు

# కోట్ల రూపాయలు ఖర్చు.. పార్టీ గెలుపు కోసం కృషి

**అరవింద బాబుకు అండగా ఎస్సీ ,ఎస్టీ ,బిసి, మైనార్టీ నాయకులు**

**ఎలక్షన్ల ముందు సీటు కోసం వచ్చే నాయకులు ముఖ్యమా ?**

**పార్టీ కోసం పనిచేస్తూ కోట్ల రూపాయల ఖర్చుతో పార్టీ గెలుపు కోసం కృషి చేసే నాయకులు ముఖ్యమా ?**


**తెలుగుదేశం పార్టీలో ఓ సామాజిక వర్గం ఎందుకు దూరంగా ఉంటుంది ?**

**బీసీలు ఎమ్మెల్యేలుగా పనికిరారా ?**

**85% ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టలు ముఖ్యమా?**

**15% ఉన్న రెండు సామాజిక వర్గాలు ముఖ్యమా ?**

**అధిష్టానం కష్టపడే వారిని గుర్తించదా ?**





పల్నాడు జిల్లా. నర్సరావుపేట. జూన్ 11 (ప్రజా పాలన ప్రతినిధి): కోట్ల రూపాయలతో ఖర్చు అధిష్టానం ఏది చెబితే అది చేసే నాయకత్వం కార్యకర్తలకు కొండంత అండగా ముందుండి నడిపిస్తున్న నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ చదరవడ అరుణ్ బాబు కు పార్టీలో ఓ సామాజిక వర్గం ఎందుకు దూరం అవుతుంది. 2014 ఎన్నికల ముందు నుండి కమ్యూనిస్ట భావాలు కలిగిన డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలుగుదేశం పార్టీ కోసం కోట్ల రూపాయల ఖర్చుతో పార్టీని నరసరావుపేట నియోజకవర్గంలో నిలబెట్టింది. నరసరావుపేటలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను పట్టించుకునే నాధుడు లేనప్పుడు నేనున్నానంటూ ముందుకు వచ్చి పార్టీ పగ్గాలను పట్టుకొని చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా నాయకులతోనూ కార్యకర్తల తోనూ కులమతాలకు అతీతంగా తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ సైనికుడిలా పోరాడుతున్న నాయకుడు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు. 2019 ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గట్టి పోటీ ఇచ్చి నిలిచిన వ్యక్తి డాక్టర్ చదలవాడ. 2019 తర్వాత ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నుండి ఏ ఆదేశాలు వచ్చిన ముందుండే నరసరావుపేట నియోజకవర్గంలో అమలు చేస్తూ ప్రజల హృదయాలలో తమదైన స్థానాన్ని నెలకొల్పుకున్నాడు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఏ పిలువు ఇచ్చిన నరసరావుపేట నియోజకవర్గంలో అమలు చేస్తూ ప్రజల హృదయాల్లో నిలిచిన నాయకుడు డాక్టర్ చదలవాడ. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఏ నాయకుడు రాల 2014 నుండి నరసరావుపేట నియోజకవర్గంలో తెలుగుదేశం నాయకులకు కార్యకర్తలకు ఇన్చార్జి లేక ఎన్నో ఇబ్బందులు పడ్డారు డాక్టర్ చదలవాడ ముందుకు వచ్చి కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుతో పార్టీని, నరసరావుపేట నియోజకవర్గంలో బలంగా తెలుగుదేశం వాయిస్ వినిపిస్తూ చంద్రబాబు చేసే ప్రతి కార్యక్రమంలో నేనున్నానంటూ ముందుండి నడిపిస్తున్న వ్యక్తి డాక్టర్ చదలవాడ. కానీ తెలుగుదేశం పార్టీలో ఒక సామాజిక వర్గం బీసీ నాయకుడైన అరవింద బాబుకు ఎందుకు మద్దతు ఇవ్వడం లేదు అర్థం కాని ప్రశ్న. తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఒక నాయకుడు కూడా ముందుకు రాలేదు. ఇప్పుడు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుంది అని తెలిసిన తర్వాత ఈరోజు ఎన్నికల ముందు వచ్చే నాయకులకు అధిష్టానం ఎందుకు గౌరవిస్తుందో అర్థం కాని ప్రశ్న. స్థానికంగా ఉండి ఎన్నో ఇబ్బందులు కేసులు గొడవలు పడి పార్టీ జెండాను భుజాన వేసుకొని నడిపిస్తున్న ఇన్చార్జిలకు ఈ లాంటి తలనొప్పిలు వస్తే పార్టీ అధిష్టానం ఎందుకు చర్యలు తీసుకోలేక పోతుంది అనేది ప్రశ్నార్థకంగా మిగిలిపోతుంది. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రిజర్వేషన్లు అమలుపరిచినప్పుడు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రిజర్వేషన్ అందుబాటులోకి వచ్చాయి అయినా ఆంధ్రప్రదేశ్ లో ఉన్న రెండు సామాజిక వర్గాలు ఎస్సీ ఎస్టీ బీసీలను మైనార్టీలను ఎందుకు రాజకీయాల్లో ఎదగనీయటం లేదు ?. 85% ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను అణగదొక్కుతూ 15% ఉన్న రెండు సామాజిక వర్గాలు పెత్తనం చేస్తున్నాయి అంటే 85% ఉన్న కులాల ఓట్లతో గద్దెనెక్కుతున్న ఎందుకు ఆలోచించడం లేదు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లో అధికార పార్టీ పై చేస్తున్న కార్యక్రమాల్లో ప్రతి కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గం ముందుండి కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారు. 2024 ఎన్నికలు వచ్చేసరికి కొంతమంది బడా బాబులు మేము పోటీ చేస్తాం 100 కోట్లు అయినా ఖర్చు పెడతామంటూ జాతీయ నాయకుల చుట్టూ తిరుగుతూ పార్టీ ఆఫీసుల చుట్టూ తిరుగుతు కోట్ల రూపాయల ఖర్చు పెడతాం మాకు సీట్ ఇవ్వండి అంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు.

ఇప్పటికే సంవత్సరాలు తరబడి నియోజకవర్గంలో ఏమి చేయాలనేది అర్థం కాకుండా ఉంది ఇలాంటి సమయంలో జాతీయ అధ్యక్షులు చంద్రబాబు కలుగజేసుకొని ఏ ఏ నియోజకవర్గంలో ఇన్చార్జిలు ఉన్నారు వారి పనితీరును చూసి వారిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలని తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు కోరుతున్నారు. ఎన్నికల ముందు వచ్చే నాయకులను ప్రజలు నమ్ముతారా, సంవత్సరాల తరబడి కోట్ల రూపాయల ఖర్చులు పెట్టి పని చేస్తున్న నాయకులు ఇలాంటి విషయాల్లో ఇబ్బందులు పడుతున్నారు. గతంలో నరసరావుపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాని మోచే నాయకుడే లేదు ఈరోజు ధైర్యంతో జండా పట్టుకుని ప్రతి కార్యక్రమంలో ముందుండి కార్యకర్తలకు నాయకులకు అండగా ముందుండి నడిపిస్తున్న వ్యక్తి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు. ఇప్పటికైనా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నరసరావుపేట నియోజకవర్గం వైపు చూసి ఉన్న సమస్యను పరిష్కరించి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు చేస్తున్న పనులకు మద్దతు ఇస్తూ వారి రాజకీయ ఎదుగుదలకు అధిష్టానం తోడ్పడాలని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు కోరుచున్నారు. ప్రతిపక్షంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా సమస్యలపై పోరాడుతూ నిత్యం ప్రజల మధ్యన ఉంటూ సైనికులు పోరాడుతున్న వ్యక్తి డాక్టర్ చదలవడ అరవింద్ బాబు. ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ అధిష్టానం కలుగజేసుకొని నరసరావుపేట నియోజకవర్గంలో ఉన్న నాయకులకు సమన్వయం కల్పిస్తూ నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి అయిన డాక్టర్ చదలవాడ అరవింద బాబుకు మద్దతు పలికి వారి విజయానికి కృషి చేయాలని నియోజకవర్గ కార్యకర్తలు నాయకులు కోరుతున్నారు.

# టిడ్కో ఇళ్ళకు మౌలిక వసతులు కల్పించాలి: సిపిఎం పార్టీ డిమాండ్



గుడివాడ,ప్రజాపాలన ప్రతినిధి. గుడివాడ మల్లాయిపాలెంలో టిడ్కో గృహాలకు మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సుందరయ్య భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్ సి పి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీలు పేదవాడి సొంత ఇంటి కలను నిజం చేస్తామని ప్రతి ఎన్నికల్లోను, ప్రతి సందర్భంలోనూ వాగ్దానాలు చేస్తున్నారుకానీ అవి అరకొరక వాగ్దానాలుగానే మిగిలిపోతున్నాయన్నారు. ఉదాహరణకి గుడివాడ పట్టణంలో చూస్తే గతంలో రాజశేఖర్ రెడ్డి కూడా అధికారంలోకి వచ్చినప్పుడు మూడు సంవత్సరాల్లో ఈ రాష్ట్రంలో పేదవాడు ఇళ్ల స్థలం, ఇల్లు లేకుండా ఉండకూడదని వాళ్ళందరికీ ఇస్తాను అని వాగ్దానం చేసి గుడివాడ పట్టణంలో కూడా ఇళ్ల స్థలాలనే ఫస్ట్ ఫేజ్, సెకండ్ ఫేజ్, థర్డ్ ఫేజ్ గా నిర్ణయించారన్నారు. కానీ మొదటి ఫేజ్ లో బావాజీమఠంలో ఇచ్చి రెండో ఫేస్ కి వచ్చేటప్పటికి ఈరోజు గుడివాడలో టిడ్కో ఇళ్ళ గురించి రాష్ట్రమంతా చర్చ నడుస్తుందన్నారు. క్లస్టర్ గురించి దాని చరిత్ర మనం చూస్తే ఆరోజు రెండో ఫేస్ లో రాజశేఖర్ రెడ్డి 1800 మందికి 70 ఎకరాలు భూమి కొని ఆరోజు స్థలాలు ఇవ్వటం జరిగిందన్నారు. తర్వాత అనేక సార్లు సిపిఎం పార్టీగానే ఆందోళన చేసి ఆ స్థలాల్లో మౌలిక వసతులు కల్పించండి, రోడ్లు వేయండి, మౌలిక వసతులు కల్పించండి అని ఆందోళన చేసిన సందర్భంలో ప్రభుత్వం ఆందోళన చేసిన తర్వాత 70 ఎకరాల్లో కొంతమందికి రుణాలు కూడా ఇచ్చి ఆరోజు ఇల్లు కట్టుకున్నారన్నారు. కానీ చాలా తక్కువ మంది ఇళ్ళు కట్టారన్నారు. తర్వాత వచ్చిన ప్రభుత్వం 70 ఎకరాలు ఉంది కాబట్టి పట్టణ ప్రాంతాల్లో మేము ఇల్లు ఇవ్వలేము అని ఈ జి ప్లస్2 ప్రారంభించారన్నారు. అది ఐదు సంవత్సరాల చివరలో ఆ ఇల్లు ప్రారంభించడం దాంట్లో ఒక 3,000 ఇల్లు కట్టడం మౌలిక వసతులు మాత్రం టెండర్లు వదిలేసిన పరిస్థితి ఉందని తర్వాత ప్రభుత్వం వాడిపోవడం తర్వాత మళ్లీ ఈ ప్రభుత్వం అధికారంలోకి రావడం వీళ్ళు కూడా నాలుగు సంవత్సరాల తర్వాత ఆ టిడ్కో ఇళ్ళు ఇదిగో ఇస్తాం అదిగో ఇస్తామని చెప్పి చివరికి ప్రారంభోత్సవం పెట్టిన పరిస్థితి ఉందన్నారు. కానీ ఇప్పటికి అక్కడ వాటర్ ట్యాంక్ పూర్తి కాలేదన్నారు. వేల మందికి వాటర్ ట్యాంకు కంప్లీట్ కాలేదని మొన్న విలేకరులు అడిగినప్పుడు ఎమ్మెల్యే కొడాలి నాని చెప్పింది ఏమిటంటే పూర్తి చేసేలా చూస్తామని చెప్పిన పరిస్థితి ఉంది కానీ వాటర్ ట్యాంక్ కంప్లీట్ కాలేదన్నారు. అట్లాగే ఆ రోడ్డు కూడా ఒక ఇరుకు రోడ్డు ఎప్పుడో కట్టిన రోడ్డు చాలా రోజుల పొలంలోకి కట్టిన రోడ్డును దాని పెద్ద వంతెన వేయించమంటే ఆ వంతెన కూడా అవలేదన్నారు. ఈ కాలువ గట్టు రోడ్డు మాత్రం డెవలప్ చేశారు కానీ ఆ రోడ్డులో దాన్ని లేఔట్ ప్రకారం అట్లాగే వదిలేశారు న్నారు. పెద్ద రోడ్డు అయిన 100 అడుగుల రోడ్డుని డెవలప్ చేయకపోతే అన్ని వేల కుటుంబాలు ఇబ్బందులు పడే పరిస్థితి ఉంటుందన్నారు. అలాగే కరెంటు మీటర్లు కూడా వేస్తున్నారు మీరు 450 రూపాయలు కట్టించుకుని ఎప్పుడు బిగిస్తారు? ఎప్పుడు గృహప్రవేశాలు చేస్తారు అనేది ప్రశ్నార్థకంగా ఉందన్నారు. ఇంకా పెండింగ్ వర్క్ ఉంది ఆ వర్క్ అంత కంప్లీట్ చేసి పేద ప్రజల కలని సాధకం చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నామన్నారు. అట్లాగే ఈరోజు రకరకాలుగా రోజు వాగ్దానాలు కూడా చేస్తున్నారని ఆరోజు జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో అడిగినప్పుడు మేము అధికారంలోకి వస్తాం ఉచితంగా ఇస్తామని చెప్పిన పరిస్థితి కూడా ఉందన్నారు. ఇప్పుడు హడావుడిగా దాని మౌలిక వసతులు కంప్లీట్ కాకుండా ప్రారంభించడం సరైనది కాదని మొత్తం వసతులన్నీ కల్పించి పేదవాడు గృహప్రవేశం చేసేటప్పుడు ఏర్పాట్లు అన్నీ పూర్తి చేయాలని అట్లా చేసినప్పుడు పేదవాడు కళ్ళలో ఆనందం ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తూ అక్కడ ఉన్న పెండింగ్ కూడా త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. చరిత్ర చూసినప్పుడు ఈరోజు టిడిపి మేమే ప్రారంభించాం మేమే ఇచ్చాం కాబట్టి ఈరోజు వైసీపీ వచ్చి ఏదో చేస్తుంది ఏదో చేసి మాట్లాడుతున్నారని, మేము వాస్తవంగా అయితే ఇల్లు 2006లో రాజశేఖర్ రెడ్డి స్థలాన్ని పొలాన్ని సేకరించి ఇప్పటికి 14 ఏళ్ల అయిపోయిందన్నారు. పేదవాడు ఇంటికల కోసం చూసేది ఆరోజు 1800 మందికి అక్కడ ఇచ్చారు కానీ ఈరోజు వచ్చేటప్పటికి 8916 మారి జి ప్లస్2 అయ్యింది కాబట్టి ఆ కాలనీకి గతంలో తెలుగుదేశం ఎన్టీఆర్ నగరాన్ని పేరు పెట్టారని, ఇప్పుడు వచ్చిన ఆ వైసిపి అది వైఎస్ఆర్ నగర్ అని పేరు పెట్టారన్నారు. ఎమ్మెల్యే వైఎస్ఆర్ ఎన్టీఆర్ ట్రస్ట్ పేరు పెడతారు కాబట్టి ఆ నగరం కూడా ఎన్టీఆర్ టు వైఎస్ఆర్ కాలనీ అని పెడితే బాగుంటుంది అనేది మా అభిప్రాయం. ఎందుకంటే ఇవ్వాళ ఇద్దరూ సంక్షేమ పథకాలు కోసం ప్రజలకు సంక్షేమాన్ని ఇచ్చిన నాయకులే కాబట్టి వాళ్ళిద్దరి పేరు కలిపితే పేరు పెడితే ఆ పదానికి దానికి తగిన న్యాయం చేసిన వాళ్ళు అవుతారని నేను మేము భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆర్ కొండ, ఎండి హాఫీ జా తదితరులు పాల్గొన్నారు....

# వైసీపీ నాలుగేళ్ల పాలనలో విద్యుత్ రంగం కుదేలైంది

**నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్–ఛార్జ్ డా. చదలవాడ అరవింద బాబు**




పల్నాడు జిల్లా . నరసరావుపేట. జూన్ 11 (ప్రజాపాలన ప్రతినిధి): రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారుల బాధలు వర్ణనాతీతంగా తయారయ్యాయని,ఓ వైపు విద్యుత్ కోతలు,మరో వైపు విద్యుత్ బిల్లుల బాదుడుతో ఉక్కిరిబిక్కిరౌతున్నారని నరసరావుపేట నియోజవర్గ టీడీపీ ఇన్–చార్జ్ డా.చదలవాడ అరవింద బాబు వైసీపీ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు.శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.....నాలుగేళ్లలో 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి,డిస్కంల పేరుతో అప్పులు తెచ్చి రూ.57 వేల కోట్లు భారాలు మోపిన జగన్ రెడ్డి,ఇప్పుడు తాజాగా ఇంధన సర్దుబాటు ఛార్జీలను ఏనెలకానెల వేస్తూ మరింత భారం మోపుతున్నారని అన్నారు.చంద్రబాబు నాయుడు స్థాపించిన అతి తక్కువ రేటుకు వచ్చే సోలార్,విండ్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేసి జగన్ రెడ్డి ప్రభుత్వం కమీషన్ల కోసం బహిరంగ మార్కెట్ లో అధిక ధరల పెట్టి రూ.12 వేల కోట్లకు విద్యుత్ కొనుగోళ్లు చేసి ఆ భారాలను ప్రజల పై మోపటం దుర్మార్గమన్నారు.షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ నుండి రూ.60 వేలు విలువ చేసే ట్రాన్స్ ఫార్మర్ లను లక్షా 30 వేలకు కొనుగోలు చేసి ప్రజాధనాన్ని బినామీలకు దోచిపెట్టారని ఆరోపించారు.నాసిరకం పరికరాల వల్లే ఇటీవల వీ.టీ.పీఎస్ థర్మల్ ప్లాంట్ లో బ్రేక్ డౌన్ సంభవించింది.బ్రేక్ డైన్ లను ప్రక్కదారి పట్టించేందుకు అసలు కారణాలను ప్రక్కన పెట్టి సాంకేతిక లోపంగా కలరింగ్ ఇస్తున్నారన్నారు.హిందుజా నుండి హైదరాబాద్ లోని 11 ఎకరాలు కొట్టేసి క్విడ్ ప్రోకోగా వారికి డిస్కంల ద్వారా రూ.2,800 కోట్ల ప్రజాధనాన్ని కట్టబెట్టి సొంత లాభం చూసుకున్నారని అన్నారు.రూ.18 వేల స్మార్ట్ మీటర్ ను రూ.30 వేలకు కొనుగోలు చేసి రూ.12 వేల కోట్లు కమీషన్ కొట్టేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.2014 లో 22.5 మి.యూ లోటుతో నవ్యాంధ్రప్రదేశ్ ప్రస్తానం మొదలైంది.నాడు పట్టణాల్లో 8 గం., గ్రామాల్లో 12 గం. కరెంటు కోతలు వుండేవి. 2014 లో 9 వేల మెగావాట్లను 2018 నాటికి 19,080 మెగావాట్లకు పెంచి మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చామన్నారు.ఇతర రాష్ట్రాలకు అమ్మే స్థాయికి ఎదిగామన్నారు.విద్యుత్ వినియోగదారుల పై ఎటువంటి ఛార్జీలు పెంచలేదని,సౌర,పవన విద్యుత్ రంగంలో రూ.36 వేల కోట్ల పెట్టుబడులు పెట్టి, 4 అల్ట్రా మెగా సోలార్ పార్కులు(అనంతపురం–2, కడప, కర్నూలు) ఏర్పాటు చేశామన్నారు.రాయలసీమలో 13 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పచి,నాడు దేశంలోనే మొట్ట మొదటిసారిగా,ఆసియాలోనే అతి పెద్ద అల్ట్రా మెగా సోలార్ పవర్ ప్లాంట్ ను(1000 %వీఔ%) కర్నూలులో స్థాపించామన్నారు.నాలుగేళ్లలో జగన్ రెడ్డి 1 యూనిట్ అదనపు విద్యుత్ ఉత్పత్తి చేయలేదన్నారు.సౌర,పవన విద్యుత్ ఉత్పత్తిలో జగన్ చేసింది సున్నా అని ఎద్దేవా చేశారు.సోలార్ పార్కులు పై దాడులు చేయించి,పరిశ్రమలకు పవర్ హాలిడేస్ ప్రకటించిన ఘనత జగన్ రెడ్డిదేనని ఎద్దేవా చేశారు.టీడీపీ ఐదేళ్లలో 36 లక్షల గృహ విద్యుత్ కనెక్షన్లు ఇస్తే జగన్ రెడ్డి నాలుగేళ్లలో కేవలం 8 లక్షలు మాత్రమే ఇచ్చారన్నారు.టీడీపీ ఐదేళ్లలో 3.26 లక్షల మోటార్ కనెక్షన్లు ఇస్తే జగన్ రెడ్డి కేవలం లక్షా 17 వేలు ఇచ్చారన్నని ధ్వజమెత్తారు.చంద్రబాబు ఏర్పాటు చేసిన విద్యుత్ ప్లాంట్లను సరిగా వినియోగించుకుని ఉంటే ఈ బాధలు ఉండేవి కాదని,జగన్ రెడ్డికి పాలన చేతగాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.సంక్షోభంలో పడిన విద్యుత్ రంగాన్ని టీడీపీ అధికారంలోకి వచ్చాక గాడిన పెడతామని డా??చదలవాడ పేర్కొన్నారు.

# జనంలోకి జనసేనాని...

## ప్రతి నియోజకవర్గంలో రెండు రోజులు



కాకినాడ, జూన్ 11 :జనసేనాని జూన్ 14 నుంచి జిల్లాల్లో పర్యటించాలని నిర్ణయించుకున్నారు. అది ఆయన ప్రస్తుతం కేవలం కొన్ని నియోజకవర్గాల్లోనే పర్యటిస్తున్నారు దానికి కారణం, జనసేన బలం బలగం అంతా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోనే ఉంది. అందుకే అక్కడే ఉన్న సామాజిక వర్గాల మద్దతు కోసం అయా జిల్లాల్లో పర్యటనలకు ఎంచుకోవడం, ఒక కారణమైతే , 2019లో పోటీచేసిన జనసేన పార్టీకి అత్యధిక ఓట్లు కూడా గుంటూరు నుంచి విశాఖపట్నం మధ్య ఉన్న ఈ ప్రాంతంలోనే వచ్చాయి. అందుకే ఈ నియోజకవర్గాలను ఎంచుకోవడమనేది రెండో కారణం. ఈ పర్యటనలో భాగంగా, ప్రతి నియోజకవర్గంలో రెండ్రోజులు యాత్ర కొనసాగిస్తూ వృత్తిదారులు, రైతులు, కర్షకులు, కూలీలు, ఇలా వివిధ వర్గాల వారిని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వారిని కలిసేలా ప్రణాళిక రచించడం, అక్కడ జనసేనకు మద్దతు కూడగట్టటం కోసం రూట్ మ్యాప్ సిద్ధం చేయడం తెలివైన ఎత్తుగడే అని చెప్పాలి.'ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా', 'వైఎస్ఆర్‌సీపీ విముక్త పాలనే లక్ష్యం' గా జనసేన పోరాటం చేస్తుందని, పొత్తులపై తన వైఖరిని, రాబోయే కాలంలో తన రాజకీయ లక్ష్యాన్ని వివరిస్తూ కార్యకర్తలను మానసికంగా ఎన్నికల యుద్ధానికి సిద్ధం చేస్తున్నారు జనసేనాని. ఇదే విషయమై ఇప్పుడు ఆయన ప్రజలనూ ఒప్పించేలా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా జనసేన సిద్ధాంతాలను, లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి తలపెట్టిన వారాహి యాత్ర జనసేనానికి అగ్నిపరీక్ష. జనసేన గెలిస్తే ప్రజలకేం చేస్తుంది, జనసేన అంటున్న కామన్ మినిమమ్ ప్రోగ్రాంతో రాష్ట్రానికి జరిగే మేలేంటి? అన్ని వర్గాలు మెచ్చేలా సామాజిక న్యాయం ఎలా చేస్తారు అన్న అంశాలపై ఈ యాత్రలో స్పష్టత ఇవ్వాల్సిన అంశాలు. ఈ అంశాలే యాత్ర విజయానికి కీలకం, జనసేన కూడా తన బలమేంటో గుర్తించి, తనకు పట్టున్న ప్రాంతంపైనే దృష్టి పెట్టడం ఆ పార్టీకి శుభ పరిణామమే. కానీ సున్నితమైన సామాజిక వర్గ సమీకరణాల అంశంలో జోక్యం చేసుకోవడం అంత సులభం కాదు. కాబట్టి ఐక్యత సాధించడానికి జనసేనాని పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు రాకపోతే, యాత్ర లక్ష్యం దారితప్పి గమ్యం చేరడం కష్టంగా మారొచ్చు. ఇక్కడ కేవలం మాట్లాడితే సరిపోదు. వారి మధ్య సఖ్యత తీసుకురావడానికి భరోసా ఇవ్వాలి. తమ పార్టీ అందరితో కలిసి ఉంటుందనే సామాజిక భావనను వారిలో పెంపొందించాలి. ఆయా వర్గాలకు తను ఏ విధంగా న్యాయం చేస్తారో వివరించాలి. ప్రభుత్వ వ్యతిరేకతపై విమర్శలు సంధించటానికి, అధికార వైఎస్ఆర్‌సీపీని తిట్టడానికే అయితే ఈ వారాహి యాత్ర వల్ల ఏ ఉపయోగమూ ఉండదు. ప్రజలను కష్టాల నుండి గట్టెక్కించడానికి జనసేన దగ్గర ఎలాంటి ప్రణాళికలున్నాయి? వాటిని ఎలా అమలు చేస్తారనేదే ఈ యాత్ర లక్ష్యం కావాలి. జనసేన చెప్పుకుంటున్నట్టుగా ఆత్మగౌరవం, అభివృద్ధి, సంక్షేమం ఈ మూడు నినాదాలను ఎలా జోడిస్తారు? ఎలా ఈ మూడు లక్ష్యాలను సమతుల్యంలో నెరవేరుస్తారో పవన్ తన యాత్రలో ప్రజలకు వివరించాలి. టీడీపీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోని సైతం మార్చగల శక్తి సామర్థ్యాలు తమ పొత్తుకు ఉంటుందని జనసేనాని ప్రజల్లో నమ్మకం కలిగించాలి. గజమాలలు, అధికార పక్షాన్ని, మంత్రులను లేదా ఆ పార్టీలో ఉన్న కీలక నేతలపైన వ్యక్తిగత విమర్శలు, చౌకబారు వ్యంగ్యాస్త్రాలు సంధించకుండా సమయం వృథా చేయకుండా సమయాన్ని స్థానిక సమస్యలు రాష్ట్ర సమస్యలపై, అధికార పార్టీ వైఫల్యాలపై మాట్లాడుతూ వాటికి పరిష్కారాలను సూచిస్తే మంచిది. అలాగే స్థానిక సమస్యలకు ఎలాంటి పరిష్కారం చూపుతామో అక్కడే వివరించాలి. దీనికోసం పవన్ కల్యాణ్ బృందం స్థానిక సమస్యలపై లోతుగా పరిశోధన చేసి సరైన పరిష్కారాలతో రోజువారీ నివేదికలు అందిస్తూ ఓటర్ల మనసు గెలుచుకోగలిగితే యాత్ర లక్ష్యం నెరవేరి 'వారాహి' విజయవంతం అవుతుంది. ఈ యాత్ర ద్వారా పవన్ కార్యకర్తలతో అనుబంధం పెంచుకోవాలి. తాను అందరివాడినని పవన్ ఈ యాత్ర ద్వారా తెలియజేయాలి. తాను తాత్కాలిక రాజకీయ నాయకుడిని కాదనే గట్టి సందేశాన్ని పవన్ ఈసారి అందిస్తారని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. జనహితం కోసం జనసేన ఏం చేస్తుందో చాటి చెప్పాలి. ఈ యాత్ర జనహితార్థం జరిగితేనే 'జనసేనాని యాత్రకు జనం వస్తారు కానీ, ఓట్లు పడవు' అనే ముద్ర చెరిగిపోతుంది. అప్పుడే జనసేన కల నిజమవుతుంది ...ఈ యాత్ర జనహిత యాత్రగా మారుతుంది.

## టీడీపీకి సన్ స్ట్రోక్....

విజయవాడ, జూన్ 11: వారాల వ్యవధిలోనే టీడీపీకి రెండోసారి సన్ స్ట్రోక్ తగిలింది. మొన్నటికి మొన్న కోడెల శివప్రసాద్ కుమారుడు షాక్ ఇస్తే.. ఇప్పుడు బొజ్జల తనయుడు సైకిల్‌ను షేక్ చేశారు. దీంతో టీడీపీ తన వ్యూహాన్ని మార్చుకోవాల్సి వచ్చింది. తిరుపతి జిల్లాకు చెందిన వైసీపీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు పార్టీ చేరుతున్నట్టు చాలా రోజుల నుంచి వార్తలు వస్తున్నాయి. చివరకు డేట్ ఫిక్స్ అయింది. గురువారం సాయంత్రం చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరేందుకు ప్లాన్ చేసుకున్నారు. నాయుడు అనుచరులు కూడా భారీ ఏర్పాట్లు చేశారు. చలో అమరావతి అంటూ హోర్డింగ్స్, కార్లు హంగామా మామూలుగా లేదు. శ్రీకాళహస్తి నుంచి బయల్దేరడమే ఆలస్యం అనుకున్నారంతా కానీ టీడీపీ నుంచి నాయుడికి ఫోన్ వెళ్లింది. ఇవాళ జాయినింగ్ వీలుపడదని తర్వాత డేట్ చెప్తామన్నారు. కట్ చేస్తే టీడీపీ లీడర్, బొజ్జల తనయుడు బొజ్జల సుధీర్ రెడ్డి విడుదల చేసిన వాయిస్ మెసేజ్ కాక రేపింది. నాయుడి సైకిల్ ఎక్కుదామన్న ఉత్సాహానికి గాలి తీసింది. దీంతో చంద్రబాబు తన ప్లాన్ మార్చేశారు. 14వ తేదీని ఇద్దరూ కుప్పం రావాలని ఆదేశించారు. ఎస్సీవీ నాయుడి జాయినింగ్ గురించి తనకు తెలియదని... పార్టీ లీడర్లు కేడర్ ఎవరూ వెళ్లాల్సిన అవసరం లేదని శ్రీకాళహస్తి టీడీపీ ఇన్‌చార్జ్‌గా సుధీర్ రెడ్డి కేడర్ సందేశం పంపించారు. అది అలా వైరల్ అవుతూ టీడీపీ అధినాయకత్వానికి చేరింది. దీంతో ప్లాన్‌లో మార్పులు చేర్పులు చేయాల్సి వచ్చింది. ముందు బొజ్జల సుధీర్ రెడ్డితో మాట్లాడి పరిస్థితి చక్క దిద్దిన తర్వాత జాయినింగ్స్ పెట్టుకుంటే మంచిదని టీడీపీ భావిస్తోంది. ఇప్పటికే సత్తెనపల్లి ఇన్‌ఛార్జ్‌గా కన్నాను నియమించడంతో కోడెల శివప్రసాద్ కుమారుడు కోడెల శివరామ్ ఆగ్రహంతో ఉన్నారు. తనకు చంద్రబాబు అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదని బహిరంగంగానే స్టేట్‌మెంట్ ఇచ్చారు. దీంతో టీడీపీ హైకమాండ్ దిద్దుబాటు చర్యలకు దిగింది.

# నెల్లూరులో అనిల్ వర్సెస్ రూప్

నెల్లూరు, జూన్ 11, :నెల్లూరు సిటీ రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి. సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ కి పోటీగా మరో వర్గం అక్కడ పూర్తి స్థాయిలో చక్రం తిప్పుతోంది. ఆ మధ్య సీఎం జగన్ దగ్గర పంచాయితీ జరిగినా వ్యవహారం సద్దుమణగలేదు. ఇప్పుడు నెల్లూరు సిటీ వైసీపీలో రెండో పవర్ సెంటర్ రెడీ అయింది. ఎమ్మెల్యే అనిల్ ఆఫీస్ పేరు రాజన్న భవన్ అయితే, రెండో పవర్ సెంటర్ పేరు జగనన్న భవన్. అనిల్ వ్యతిరేక వర్గమంతా ఇక్కడకు చేరుకుంది. రూప్ కుమార్ యాదవ్ ఆఫీస్ గా జగనన్న భవన్, నెల్లూరు వైసీపీలో సరికొత్త రాజకీయ వేదికగా మారుతోంది. నెల్లూరు నగరంలో సిటీ ఎమ్మెల్యే అనిల్ ఆఫీస్ రాజన్న భవన్ కి పోటీగా జగనన్న భవన్ ప్రారంభమైంది. రాష్ట్రంలో ఇదే మొట్టమొదటి జగనన్న భవన్ అని, ఈ భవనం ప్రారంభోత్సవం సంతోషంగా ఉందని అన్నారు నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్. ఇటీవల అనిల్ తో వచ్చిన విభేదాలతో రూప్ కుమార్ టాక్ ఆఫ్ ది సిటీగా మారారు. ఆమధ్య సీఎం జగన్ సయోధ్య చేసినా అనిల్, రూప్ కుమార్ తాము కలిసేదే లేదని చెప్పారు. ఇప్పుడు అనిల్ ఆఫీస్ కి పోటీగా.. రూప్ కుమార్ కొత్త ఆఫీస్ ప్రారంభించారు. ఈ ఆఫీస్ కి అనిల్ వ్యతిరేక వర్గం హాజరైంది. నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ సహా ఇతర నాయకులు రూప్ కుమార్ వెంట నడిచారు. ఇకపై నెల్లూరు సిటీలో ఇది మరో కొత్త పవర్ సెంటర్ గా మారబోతోంది. అనిల్, రూప్ కుమార్ మధ్య చాన్నాళ్లు పరోక్ష యుద్ధం జరిగింది. ఇటీవల ఇద్దరూ బయటపడ్డారు. నీ గుట్టు మట్లు నాకు తెలుసు అంటే, నీ జాతకం నా దగ్గర ఉందంటూ హెచ్చరికలు కూడా జారీ చేసుకున్నారు. అయితే ఇద్దరూ అక్కడితో ఆగిపోయారు. ఎవరు నోరు తెరిచినా అంతిమంగా పార్టీకి నష్టం కాబట్టి, పార్టీ పెద్దలు జోక్యం చేసుకుని సర్ది చెప్పినట్టు తెలుస్తోంది. అయితే నెల్లూరు సిటీలో అనిల్ కి టికెట్ దక్కనీయకుండా రూప్ కుమార్ పావులు కదుపుతున్నారు. వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, జగన్ తొలి కేబినెట్ లోనే మంత్రి అయిన అనిల్ కుమార్ యాదవ్ కి ఇది నిజంగా పరీక్షా సమయమే అని చెప్పాలి. సొంత ఊరిలోనే అందులోనూ సొంత కుటుంబం నుంచే ఆయనకు శత్రువులు బయలుదేరారు. దీంతో అనిల్ కి రాజకీయ ఉక్కపోత మొదలైంది. రూప్ కుమార్ కి సిటీలో మంచి పట్టు ఉంది. ఆయన నేరుగా ఎమ్మెల్యే టికెట్ ఆశించకపోయినా.. అనిల్ కి రాకుండా చేస్తే సగం విజయం సాధించినట్టే అనుకుంటున్నారు. అందుకే ఆయనకు వ్యతిరేకంగా పావులు కదుపుతున్నారు. పార్టీపట్ల విధేయత ప్రదర్శిస్తూనే అనిల్ కి వ్యతిరేకంగా రాజకీయం చేస్తున్నారు. నెల్లూరులో అనిల్ ని ఒంటరి చేయాలనే ప్రయత్నాలు మాత్రం జోరుగా సాగుతున్నాయి. మంత్రి కాకాణితో అనిల్ కి పంచాయితీ ఉంది, అటు ఎంపీ ఆదాలతో కూడా అనిల్ కి సఖ్యత లేదని అంటారు. అయితే అప్పుడప్పుడు వారిద్దరూ కలవడంతో ఈ పుకార్లకు ఫుల్ స్టాప్ పడినట్టే చెప్పుకోవాలి. కానీ సొంత నియోజకవర్గంలోనే ఇప్పుడు అనిల్ వ్యతిరేక వర్గం ఆఫీస్ కూడా ప్రారంభించి పని మొదలు పెట్టిందంటే పరిస్థితి ఎంత సీరియస్ గా ఉందో అర్థం చేసుకోవచ్చు. రెండు వర్గాలు కలసిపోతేనే నెల్లూరులో వైసీపీ బలంగా ఉంటుంది. లేకపోతే వచ్చే ఎన్నికల్లో ఓట్లు చీలే ప్రమాదం ఉంది.

## ఏపీలో కాపు కాక

రాజమండ్రి, జూన్ 11, :ఏపీలో 'కాపు' కేంద్రంగా వాడీవేడీ రాజకీయం మొదలైంది. ఈ నెల 114 నుంచి పవన్ కల్యాణ్ వారాహి యాత్ర మొదలు కానుంది. ఈ సమయంలో ముద్రగడ పద్మనాభంను తెరపైకి తెస్తోంది వైసీపీ. జనసేన రాజకీయాలకు వైసీపీ విరుగుడు మంత్రంగా ప్లాన్ చేస్తోంది. ఇదే తాజా ఏపీ రాజకీయ ముఖచిత్రం. ఎత్తుకు పైఎత్తులు వేయడం రాజకీయాల్లో సహజమైనా.. ప్రధాన పార్టీలు మాత్రం.. వాటికి ఇంకాస్త పదును పెడుతున్నాయి. ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ.. ఏపీలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఈ నెల 114 నుంచి పవన్ కల్యాణ్ వారాహి యాత్ర మొదలు కానుంది. ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి ఆయన యాత్ర ప్రారంభిస్తున్నారు.అయితే పవన్ కల్యాణ్ యాత్రకు విరుగుడు మంత్రం వేయాలని వైసీపీ అనుకుందో ఏమో.. సడెన్‌గా మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం తెరపైకి వచ్చారు. ముద్రగడతో వైసీపీ నేతలు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. పవన్ యాత్రకు కేవలం ఐదురోజుల ముందు అల్పాహార విందు పేరుతో.. వైసీపీ నేతలు ముద్రగడతో సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. సంచలన రాజకీయ సెగలకు వేదిక కిర్లంపూడి. గతంలో కూడా ముద్రగడ పద్మనాభం అనేక మంది రాజకీయ ప్రముఖులతో సమావేశం అయ్యారు. కానీ.. వైసీపీ నేతలతో తాజా భేటీకి బలమైన గ్రౌండ్ వర్క్ ఉందన్నది విశ్లేషకుల మాట.పవన్ కల్యాణ్ వారాహి యాత్ర సాగే నియోజకవర్గాలు ఎక్కువగా కాపు సామాజికవర్గం ప్రభావం ఉన్నవే. ప్రత్తిపాడు నియోజకవర్గంలో మొదలై పిఠాపురం, కాకినాడ రూరల్, కాకినాడ అర్బన్, ముమ్మిడివరం, అమలాపురం, పి గన్నవరం, రాజోలు నుంచి పశ్చిమగోదావరి జిల్లాలోకి ప్రవేశిస్తుంది. పశ్చిమ గోదావరి జిల్లాలో పాలకొల్లు, నర్సాపురం, భీమవరం యాత్ర సాగుతుంది. ఒక్క రాజోలు మినహా మిగతా నియోజకవర్గాలన్నీ గత అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఖాతాలో పడ్డవే. రాజోలులో జనసేన నుంచి గెలిచిన రాపాక వర ప్రసాద్ సైతం తర్వాత అధికారపార్టీకి జైకొట్టారు.పైగా జనసేనకు సానుకూలంగా ఉన్న నియోజకవర్గాల్లో పవన్ కల్యాణ్ పాదయాత్ర చేస్తే ప్లస్ అవుతుందనేది ఆ పార్టీ వాదన. దీంతో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో పవన్ కల్యాణ్ వారాహి యాత్ర ప్రభావం తగ్గించే పనిలో వైసీపీ ఉన్నట్టు చర్చ జరుగుతోంది. ముద్రగడ పద్మనాభంతో వైసీపీ నేతల భేటీని ఆ కోణంలోనే చూస్తున్నారు. ఒకే ఒక్క నియోజకవర్గం.. పిఠాపురం. కాపు ఓటర్లు ఎక్కువుగా ఉన్న సెగ్మెంట్. గత ఎన్నికల్లో భీమవరం, గాజువాకలు అటెన్షన్ క్రియేట్ చేస్తే.. ఇప్పుడు పిఠాపురం చర్చలకు సెంటర్ పాయింట్‌గా మారుతోంది.వచ్చే ఎన్నికల్లో పవన్ కల్యాణ్ పిఠాపురం నుంచి పోటీ చేయొచ్చనే టాక్ నడుస్తోంది. ఇదే పిఠాపురంలో వైసీపీ నుంచి ముద్రగడ పద్మనాభం బరిలో ఉంటారని కూడా ప్రచారం జరుగుతోంది. దీంతో కిర్లంపూడిలో ముద్రగడతో వైసీపీ నేతల అల్పాహార విందు పిఠాపురాన్ని కూడా కీలకంగా మార్చేసింది. ఇక్కడ ఇంకో పాయింట్ కూడా ఉంది. ప్రస్తుతం వైసీపీ కాకినాడ ఎంపీగా ఉన్న వంగా గీత సైతం వచ్చే ఎన్నికల్లో పిఠాపురం అసెంబ్లీ టికెట్ ఆశిస్తున్నారు. తాజాగా ముద్రగడతో భేటీ అయిన వైసీపీ బృందంలో వంగా గీత కూడా ఉన్నారు.

# ఉద్యోగులు... టర్న్ అయిపోయినట్టేనా..?

విజయవాడ, జూన్ 11,:ఎన్నికలకు మరో 9 నెలలు సమయం మాత్రమే మిగిలి ఉంది. దీంతో మళ్లీ అధికారం చేపట్టే దిశగా సీఎం వైఎస్ జగన్ ఎన్నికల వ్యూహాలు అమలు చేస్తున్నారు. లెక్కలు వేసుకుంటూ.. ముందుకు అడుగులు వేస్తున్నారు. పార్టీకి ఉన్న ఓటు బ్యాంక్‌ను ఎక్కడా పడిపోకుండా జాగ్రత్త పడుతున్నారు. "9 నెలలు కష్టపడండి. మళ్లీ మన పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే బాధ్యత నాది" అంటూ మంత్రులకు సీఎం జగన్ భరోసా ఇచ్చారు. నిన్నటి కేబినెట్ భేటీతో సీన్ మొత్తం మార్చేశారు. ఉద్యోగులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారంటూ ప్రతిపక్షాలు ప్రచారం చేస్తున్న వేళ.. సీఎం జగన్ మరికొన్ని కీలక నిర్ణయాల అమలు దిశగా అడుగులు వేస్తున్నారు. గత ఎన్నికల్లో వైఎస్ జగన్ అమలు చేసిన ప్రాంతీయ, సామాజిక సమీకరణాల దెబ్బకు టీడీపీ ఘోరంగా పరాజయమైంది. ఎవరూ ఊహించని రీతిలో టీడీపీకి 23, వైసీపీకి 11511 సీట్లు వచ్చాయి. ఇక ఇదే సీన్‌ను మళ్లీ రిపీట్ చేయాలని సీఎం జగన్ భావిస్తున్నారు. దీంతో ఈ ఎన్నికలు చంద్రబాబు, వైఎస్ జగన్‌కు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా మారాయి. ఇటీవల చంద్రబాబు.. టీడీపీ మేనిఫెస్టో ప్రకటించారు. దీనిపై ప్రజల నుంచి భిన్నాభిప్రాయాలు వచ్చాయి. సీఎం జగన్ మాత్రం తన సంక్షేమ పథకాలే తనకు తిరిగి అధికారాన్ని కట్టబెడతాయని చాలా ధీమాతో ఉన్నారు. త్వరలోనే లబ్ధిదారులను పెరిగేలా చేయడమే లక్ష్యంగా.. సంక్షేమ చక్ర పేరుతో ఈ నెల 115వ తేదీ నుంచి డోర్ డోర్ టు సర్వేను సీఎం జగన్ ప్రారంభించనున్నారు. ఎన్నికల సమయం కావడంతో ఉద్యోగుల సమస్యలపై నిన్నటి కేబినెట్ భేటీలో సీఎం జగన్ కీలక నిర్ణయాలు తీసుకుని తనవైపు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నం చేశారు. సీఎం వైఎస్ జగన్ తీసుకున్న తాజా నిర్ణయాలను ఉద్యోగ సంఘాలు స్వాగతించాయి. దీంతో ప్రభుత్వ ఉద్యోగుల ఓటు బ్యాంకును తన వైపు తిప్పుకోవడంలో సీఎం జగన్ తనదైన ముద్ర వేశారు. అటు మహిళా ఓటు బ్యాంకును సుస్థిరం చేసుకునే పనులను కూడా వేగవంతం చేశారు. ఇప్పటికే మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న వైసీపీ ప్రభుత్వం.. 30 లక్షల ఇళ్లు అందించడం ద్వారా ఓటు బ్యాంకును కోల్పోకుండా చూసుకుంటోంది. ఈ నెల 28న అమ్మ ఒడి నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. 44 లక్షల మంది మహిళల ఖాతాల్లో రూ.115 వేల చొప్పున నగదును ప్రభుత్వం జమ చేయనుంది. ఇలా ప్రధాన ఓటు బ్యాంక్‌ను సీఎం జగన్ కాపాడుకుంటూ వస్తున్నారు. ఈ ఓటు బ్యాంకే వచ్చే ఎన్నికల్లో గెలుపుకు డిసైడింగ్ ఫ్యాక్టర్ కానుంది.

## దూకుడు పెంచిన బీజేపీ

విజయవాడ, జూన్ 11,:ఇంకో ఆరు నెలల్లో తెలంగాణ ఎన్నికలు.. ఆ తర్వాత ఆరు నెలల్లో ఏపీ ఎన్నికలు.. సో.. సమయం లేదు మిత్రమా అంటోంది బీజేపీ. తెలుగు రాష్ట్రాల్లో కేంద్ర బీజేపీ నేతలు వరుస షెడ్యూల్స్ ఫిక్స్ చేసుకుని రాజకీయ వేడిపుట్టిస్తున్నారు. ఏపీలో 118 గంటల్లోనే రెండు భారీ బహిరంగ సభలు నిర్వహించబోతోంది బీజేపీ. ఈ నెల 11న శ్రీకాళహస్తికి వస్తున్నారు. ఆ తర్వాత రోజే.. అంటే 1111న విశాఖకి అమిత్ షా రాబోతున్నారు. ఇక ఈ నెల 115న ఖమ్మం జిల్లాలో అమిత్ షా పర్యటించబోతుండగా.. 25న నాగర్‌కర్నూల్‌లో ల్యాండ్ కాబోతున్నారు నడ్డా. దీంతో తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల వాతావరణం తీసుకొస్తున్నారు.నడ్డా పర్యటన నేపథ్యంలో తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ఇప్పటికే కాషాయమయం అయింది. శ్రీకాళహస్తి ముఖద్వారం నుంచి, రామ సేతు వంతెన, నాలుగుమాఢ వీధులు, పెళ్లి మండపం, బేరి వారి మండపం వరకు కాషాయ జెండాలతో స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. శ్రీకాళహస్తితో పాటు విశాఖ సభలను గ్రాండ్ సక్సెస్ చేసేందుకుపార్లమెంట్ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో.. బీజేపీ నేతలు స్పీడ్ పెంచారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో వరుస పర్యటనలు చేస్తున్నారు. ఇటు తెలుగు రాష్ట్రాలపైనా స్పెషల్ ఫోకస్ పెట్టింది బీజేపీ. అటు బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా.. కేంద్ర మంత్రి అమిత్‌షా వరుస పర్యటనలు కాకరేపుతున్నాయి.

## కవి సమ్మేళనంలో జోగు కృష్ణయ్యకు ప్రశంస పత్రం అందజేసిన డీఈవో సురేందర్ రావు ఆర్డిఓ వెంకట్ చారి



ఇబ్రహీంపట్నం జూన్ తేదీ 11 ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈరోజు రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కవిసమ్మేళనంలో జడ్పీఎచ్చెస్-మేడిపల్లి నక్కర్త పాఠశాలకు చెందిన తెలుగు భాషోపాధ్యాయులు తెలుగుశ్రీ. జోగు కృష్ణయ్యను డీఈవో సుశీందర్ రావ్, ఆర్డీవో వెంకటాచారి సీఈవో దిలీప్ కుమార్ శాలువాతో సన్మానిస్తూ,1116 రూపాయల పారితోషికం, ప్రశంసా పత్రం అందించారు.

## కనకదుర్గ విగ్రహ పున: ప్రతిష్ట యాగంలో యువనేత బీపీ నాయక్



బోనకల్, జూన్ 11 ప్రజా పాలన ప్రతినిధి: స్థానిక మండల కేంద్రంలోని ఆళ్ళపాడు రైల్వే అండర్ పాస్ బ్రిడ్జ్ నందు నూతనంగా నిర్మించిన శ్రీ కనకదుర్గ రేణుక ఎల్లమ్మ అమ్మవార్ల ఆలయ విగ్రహ పున: ప్రతిష్ట వేడుక మహోత్సవానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న లిరాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్, వైరా అసెంబ్లీ బిజెపి నేత బీపీ నాయక్. కుటుంబ సమేతంగా పాల్గొన్న బీపీ నాయక్ ను ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ నిర్వాహకులు గుగులోత్ వెంకటి స్వాగతం పలికారు. అనంతరం కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు, యాగం నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట కు బయలుదేరిన ఊరేగింపులో చురుగ్గా పాల్గొన్నారు.

## రచయితలను పండితులను సన్మానించిన మేయర్ వెంకట్ రెడ్డి కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి



మేడిపల్లి, జూన్ 11 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ సాహిత్య దినోత్సవం సందర్భంగా పీర్జాదిగుడా మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్లోని రచయితలను,పండితులను స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి సన్మానించారు. అనంతరం డివిజన్లో వార్డ్ కమిటీ సమావేశంను కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యువజ కమిటీ,మహిళ కమిటీ,వయోజనుల కమిటీ మరియు ప్రముఖ వ్యక్తుల కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ కాలనీ ల అధ్యక్ష, కార్యదర్శులు, మహిళలు పెద్దలు, యువకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి





ఇబ్రహీంపట్నం జూన్ తేది 11 ప్రజాపాలన ప్రతినిధిం రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తన వ్యక్తిగత సహాయకుడు (పిఎ) కుంబం శ్రీనివాస్ కుమారుడు, కుమార్తెల పట్టువస్త్రాలంకరణ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, తనయుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటీ). ఆదివారం తమ కుటుంబసభ్యులతో కలిసి కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.

# చలో ఖమ్మం పీపుల్స్ మార్చ్ ముగింపు సభను జయప్రదం చేయండి



మధిర జూన్ 11 ప్రజా పాలన ప్రతినిధి:ఈనెల 25 తేదీన తెలంగాణ రాష్ట్ర సీఎల్పీ లీడర్ ,మధిర శాసనసభ్యులు లిమల్లు భట్టి విక్రమార్క చేస్తున్న పాదయాత్ర ముగింపు సభ సందర్భంగా మండల బి బ్లాక్ ఇన్చార్జి దారా బాలరాజు ఆధ్వర్యంలో లిఆత్కూరు. మాటూరుపేట. నాగవరపాడు. మర్లపాడు. సైదల్లిపురం.లి గ్రామాలలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడమైనది. భారీ ఎత్తున గ్రామాల నుంచి యువకులు మహిళలు ఈ ముగింపు సభకు తరలిరావాలని ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా దారా బాలరాజు మాట్లాడుతూ మండుటెండ సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్ర సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్రంలో. జరుగుతున్న దోపిడి దొంగల రాజ్యం గురించి . బిఆర్ఎస్ పార్టీ మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతూ చేస్తున్న అరాచకాలను ప్రజలకు వివరిస్తూ గత మూడు నెలల నుండి పాదయాత్ర చేస్తూ రాబోయే ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలని ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించాలని ఉద్దేశంతో చేస్తున్న పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల సేవాదళ్ అధ్యక్షులు లిఆదూరి శ్రీనివాస్లి మండల బీసీ సెల్ అధ్యక్షులు లిచిలివేరు బుచ్చి రామయ్యలి . సైదల్లిపురం సర్పంచ్ లిపులిబండ్ల చిట్టిబాబు.లి మాటూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లితల్లపరెడ్డి కృష్ణారెడ్డిలి . ఆత్కూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లిబోల్లెపోగు సత్యానందం.లి నాగవరపాడు గ్రామ అధ్యక్షులు లిముచ్చు నరసింహారావు.లి మర్లపాడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లిసూరం శెట్టి రాము.లి లిమోరుబోయిన కిషోర్,కోట అచ్చారావు, రెంటపల్లి శ్రీనివాస్, నల్లపు ఆనందరావు, కూరపాటి కృష్ణ,సాయి కనకారావు, గుర్రాల కృష్ణారెడ్డి,రామిశెట్టి సుబ్బారావు, ఖమ్మంపాటి రవికుమార్, వీరయ్య, నాగయ్య, కంచ పోగులాజర్, కిషోర్, లింగయ్యలి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి కులవృత్తుదారులు క్షీరాభిషేకం



ఎర్రుపాలెం జూన్ 10 (ప్రజాపాలనప్రతి నిది):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కులవృత్తుదారులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం చేసిన సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పంబి సాంబశివరావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. వికలాంగులకు చేతి వృత్తుదారులకు, అనేక రకమైన సంక్షేమ ఫలాలను పేదలకు అందించాలన్న సదుద్దేశంతో లక్ష రూపాయల కానుకగా అందజేసిన పేదింటి పెద్ద కొడుకు కేసీఆర్ అని కొనియాడారు , ఈ కార్యక్రమంలోఏఎంసీ మాజీ అధ్యక్షులు చావ రామకృష్ణ,మండల కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డిరెడ్డి, ఎంపీపీ దేవరకొండ శిరీష, వైస్ ఎంపీపీ రామకోటరెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు కొండేపాటి సాంబశివరావు ,స్థానిక సర్పంచి మొగిలి అప్పారావు, ఎంపీటీసీ కిషోర్ బాబు ,మహిళా మండల అధ్యక్షురాలు పులి శిరీష, సరోజినీ ,నాగయ్య, పురుషోత్తం రాజు, గుర్రాల పుల్లారెడ్డి ,నీలం రవి, ఎస్కే మస్తాన్వలి, కందుకూరి మోహన్ బాబు, లక్కిరెడ్డి కృష్ణారెడ్డి, రజక సంఘం నాయకులు తలుపుల విజయబాబు, పతంగి గోపిరాజు ,మల్లారం బాలరాజు ,బాలాజీ నారాయణ, వీర వెంకయ్య ,సాంబయ్య, రమేష్ ,ఎం వెంకట్ ,నాగల వంచ శ్రీను, ఎన్ విజయ్ ,హనుమంతరావు ,బసవయ్య ,పల్లె పోగు సుబ్బయ్య, దేవరకొండ చిరంజీవి, చిన్న రాములు, నాగలవంచ గోపాలకృష్ణ, రామ్, పాల్గొన్నారు.

## పద్మశాలీలు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాల్లో రాణించాలి



మేడిపల్లి, జూన్ 11 (ప్రజాపాలన ప్రతినిధి) :పద్మశాలీలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణించాలని సంఘం ప్రతినిధులు ఉస్మానియా యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు మసన చిన్నప్ప, యాదాద్రి భువనగిరి జిల్లా పీఓపీఏ అధ్యక్షుడు, ఆల్ ఏఐఈఎఫ్ రాష్ట్ర కన్వీనర్ వనం శాంతికుమార్ అన్నారు. చిల్కానగర్ పద్మశాలి సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశాన్ని ఈస్ట్ కళ్యాణపురి కమిటీ హాల్లో హడక్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉస్మానియా యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు మసన చిన్నప్ప, యాదాద్రి భువనగిరి జిల్లా పీఓపీఏ అధ్యక్షుడు, ఆల్ ఏఐఈఎఫ్ రాష్ట్ర కన్వీనర్ వనం శాంతికుమార్,మాజీ ఎంపీపీ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు వేముల బాలరాజు, జనగామ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు గడ్డం వెంకటేశ్వర్లు, హైటెక్ సిటీ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మరియు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ట్రస్ట్ చైర్మన్ రాపోలు జ్ఞానేశ్వర్ పలువురు పెద్దలు ఈ సభలో పాల్గొని తమ అమూల్యమైన సందేశాలను తెలియజేశారు. పద్మశాలీల ఐక్యత కోసం అందరూ కృషి చేయాలని, ఒకరి కోసం అందరు, అందరి కోసం ఒక్కరు అనే రీతిలో పనిచేస్తూ పద్మశాలీలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హడక్ కమిటీ సభ్యులు ఆదేపు అంజయ్య, దేవసాని బాలచందర్, గూడ శ్రీశైలం, సకినాల ప్రసాద్, పొట్టబతిని నర్సింగ్ రావు, ముఖ్య సలహా దారులు బోడ విద్యాసాగర్, పెండం నాగార్జున మరియు గౌరవ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# చదువుల తల్లి జిల్లాలో కవులకు కొదువ లేదు: రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి



మంచిర్యాల బ్యూరో, నిర్మల్, జూన్ 11, ప్రజాపాలన:చదువుల తల్లి కొలువై ఉన్న నిర్మల్ జిల్లాలో కవులకు కొదువ లేదని రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం జిల్లాలోఘనంగా తెలంగాణ సాహితి దినోత్సవం వేడుకలు నిర్వహించారు. నూతన సమికృత కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి జిల్లా పాలనాధికారి వరుణ్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనగావించారు. ఈ సందర్భంగా జిల్లాలోని 134 మంది కవులు తమ కవితలను వినిపించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సరస్వతి దేవి కొలువై ఉన్న మన జిల్లాలో కవులకు, కళాకారులకు కొదవలేదని అన్నారు. కవులు, కళాకారులు సాహితీవేత్తలకు వేదిక గా కొత్త కలెక్టరేట్ మారిందని, నూతన సమికృత కలెక్టరేట్ ప్రారంభించుకున్న తరువాత మొదటిసారిగా సాహితి దినోత్సవం ను నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. . తెలంగాణ ఉద్యమంలో కవులు, కళాకారులు,సాహితీ వేత్తలు ఎంతో కృషి చేశారని అన్నారు. అలాంటి కవులు,కళాకారులు, సాహితీవేత్తలను గౌరవించుకోవాలని దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సాహితీ దినోత్సవాన్ని నిర్వహించు కుంటున్నామని అన్నారు. చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శన చూపరులను ఆకట్టుకున్నాయి . ఈ సందర్భంగా 134 మంది కవులచే కవి సమ్మేళనం నిర్వహించి వెయ్యి రూపాయల నగదు, మెమోంటో శాలువాల తో సత్కారించారు. అనంతరం జిల్లా పాలనాధికారి సారథి కళాకారులను శాలువాలతో, మెమోంటోలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ప్రవంతి, , డిఇఓ రవీందర్మ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, ఎంపీపీ రామేశ్వర్, డాక్టర్ చక్రధరి, బిఆర్ డిఓ విజయలక్ష్మి, తెలుగు, ఉర్దూ కవులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 12న జరిగే తెలంగాణ రన్ ను జయప్రదం చేయండి: అశ్వారావుపేట పోలీస్





అశ్వారావుపేట ప్రజాపాలన ప్రతి నిధి: అశ్వారావుపేట లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈనెల 12వ తేదీన పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ రన్ ను జయప్రదం చేయాలని అశ్వారావుపేట సీఐ బొమ్మెర బాలకృష్ణ, ఎస్ఐ రాజేష్ లు కోరారు. అన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, యువకులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అధిక సంఖ్యలో ఈ తెలంగాణ రన్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈరోజు న సోమవారం ఉదయం 6 గంటలకు స్థానిక రింగ్ రోడ్డు నుండి తెలంగాణ రన్ ప్రారంభమవుతుందని, అగ్రికల్చర్ కళాశాల వరకు ఈ తెలంగాణ రన్ కొనసాగుతుందని, సమయపాలన పాటించి తెలంగాణ రన్ ను జయప్రదం చేయాలని వారు కోరారు.

## దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సాహిత్య దినోత్సవ వేడుకలు

### జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్కడే





ఆసిఫాబాద్ జిల్లా జూన్ 11 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లా కేంద్రంలోని జనకాపూర్ రైతు వేదికలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సాహిత్య దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ల చాహత్ బాజ్పాయ్,రాజేశం, జెడ్పిటిసి అరిగెల నాగేశ్వర్ రావు, లు పాల్గొన్నారు. ఈ సాహితీ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న కవులు, రచయితలకు, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ కనక యాదవ్ రావు, డీఈవో అశోక్, సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, జిల్లా నుండి వచ్చిన కవులు రచయితలు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గ్రామదేవతల ఊరేగింపు



శంకరపట్నం జూన్ 11 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండలం ధర్మారం గ్రామంలో ఆదివారం గ్రామదేవతలైన భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి ప్రతిష్టాపన ఊరేగింపును అంగరంగ వైభవంగా గ్రామస్తులు నిర్వహించారు. మండలంలోని ధర్మారం గ్రామంలో గ్రామ దేవతలైన భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి ప్రతిష్టాపన పురస్కరించుకొని వేద పండితులను మంత్రోచ్చరణల నడుమ గ్రామదేవతల విగ్రహాలను గ్రామస్తులు ఇంటింటికి భారీ ఊరేగింపు కోలాటం డప్పు చప్పులతో వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## డిగ్రీ నూతన కళాశాల భవనంను ఈ అకాడమిక్ ఇయర్ ప్రారంభిస్తాం: జడ్పీటీసీ మార్పల్లి మాలతీ కృష్ణ రెడ్డి



చేవెళ్ల జూన్ 11, (ప్రజాపాలన): చేవెళ్ల మండల కేంద్రంలో స్థానిక జడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో వారు మాట్లాడుతూ... చేవెళ్ళలో నూతనంగా నిర్మించిన డిగ్రీ కళాశాల భవనంలో ఈ సంవత్సరం 2023-2024 అకాడమిక్ ఇయర్ ని ప్రారంభిస్తామన్నారు. నూతన డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయి అన్నారు. డిగ్రీ విద్యార్థులు విద్యను అభ్యసించడానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా మెరుగైన వసతులు ఈ భవనంలో కల్పించమన్నారు. పేద విద్యార్థులు చదువుకునేందుకు మెరుగైన వసతులు కల్పించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఈ భవన నిర్మాణానికి రెండు కోట్ల 25 లక్షలు మంజూరు చేశారన్నారు. స్థానిక పార్లమెంటు సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి 30 లక్షల రూపాయల అదనంగా మంజూరు చేశారన్నారు. ఈ భవన నిర్మాణం ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. ప్రతిపక్షాలు ఈ మంచి కార్యక్రమాన్ని చూసి జీర్ణించుకోలేక ధర్నాలు చేస్తామనడం రాజకీయ లబ్ధి కోసమే అని ఆరోపించారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య మూడోసారి గెలిచి యాట్రిక్ కొట్టడం తధ్యమన్నారు. అదేవిధంగా రానున్న ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై ఎంపీ రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని దీమ వ్యక్తం చేశారు. ఈ ప్రెస్ మీట్ లో చేవెళ్ల టిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ జూకన్న గారి జైపాల్ రెడ్డి మైనార్టీసెల అధ్యక్షులు అబ్దుల్ ఘని విద్యార్థి విభాగం అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఫయాజ్ వెంకటేష్ చేవెళ్ల నియోజకవర్గం సోషల్ మీడియా ఇన్చార్జ్ పొట్ట దయాకర్ సీనియర్ నాయకులుదండుసత్తివెంకటేశం నరసింహులు సాయి దర్శన్ పాల్గొన్నారు.

# యానిమల్ ప్రీ టీజర్.. గొడ్డలితో రణబీర్ బీభత్సం..!

బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం యానిమల్. టాలీవుడ్ దర్శకుడు సందీప్ వంగ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ విడుదలకు రెడీ అవుతోంది. ఈ సందర్భంగా టీజర్ విడుదల చేయాలని భావిస్తున్నారు. అయితే ఈ మూవీ కోసం స్పెషల్ గా టీజర్ కి కూడా ప్రీ టీజర్ విడుదల చేశారు. ఈ ప్రీ టీజర్ చూస్తుంటే పూనకాలు వచ్చేలా ఉన్నాయి. రణబీర్ చేతిలో గొడ్డలి పట్టుకొని ఊచకోత కోశాడు. విలన్స్ గుంపులు గుంపులుగా ముఖానికి మాస్క్ లు పెట్టుకోగా వారిని గొడ్డలితో నరకుతూ కనిపించాడు. ప్రీ టీజర్ లోనే ఎంత వయలెన్స్ ఉందంటే ఇక టీజర్




ట్రైలర్ ఇక సినిమా ఏ రేంజ్ లో ఉంటుందో స్పెషల్ గా చెప్పక్కర్లేదు. ఇప్పుడు ఈ ప్రీటీజర్ అభిమాలను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఇక దానికి తగ్గట్టుగా ఉండే బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ కూడా అదిరింది. చూస్తుంటే ఈ సినిమా సెన్సేషన్ క్రియేట్ చేసేలా ఉన్నట్లు అనిపిస్తోంది. అర్జున్ రెడ్డి సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి మంచి హిట్ ఇచ్చిన డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ. తెలుగులో ఒకే ఒక్క సినిమాతో ఓవర్ నైట్ స్టార్ గా మారిపోయాడు. ఆ తర్వాత బాలీవుడ్ లో ఇదే అర్జున్ రెడ్డి సినిమాని కబీర్ సింగ్ పేరిట రీమేక్ చేశాడు. అక్కడ కూడా బ్లాక్ బస్టర్ హిట్ కొట్టాడు. ఆయనే ప్రస్తుతం యానిమల్ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో రణబీర్ సరసన రష్మిక మందాన నటిస్తోంది. ఈ సినిమాలో బాబీ డియోల్ అనిల్ కపూర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఆగస్టు 11వ తేదీన హిందీతో పాటు తెలుగు తమిళం కన్నడ మలయాళ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. విడుదల తేదీ వాయిదా పడలేదని ఇప్పటికే చిత్రబృందం క్లారిటీ ఇచ్చింది. టీ సిరీస్ భద్రకాళి పిక్చర్స్ సినీ 1 స్టూడియోస్ బ్యానర్లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. యానిమల్ మూవీ షూటింగ్ పూర్తి కాగా.. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు సాగుతున్నాయి. ఈ మూవీ కనుక హిట్ అయితే బాలీవుడ్ లో సందీప్ కి మరిన్ని ఆఫర్లు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.


## రజనీ, అమితాబ్ మాసివ్ మల్టీస్టారర్ ఫిక్స్.!



ఇండియన్ సినిమా దగ్గర ఉన్నటువంటి పలు దిగ్గజ స్టార్ నటుల్లో ఫేస్ ఆఫ్ ఇండియన్ సినిమా నటుల్లో ఒకరైన సీనియర్ హీరోలు తలైవర్ సూపర్ స్టార్ రజినీకాంత్ అలాగే బాలీవుడ్ బిగ్ బి అమితాబ్ బచ్చన్ లు కూడా ఒకరు. మరి ఇన్నేళ్ల వయసులో కూడా ఇప్పటికీ యాక్షన్ సబ్జెక్టు లు భారీ చిత్రాలు చేస్తూ నేటి తరాల వారికి ఎంతో ఇన్స్పైరింగ్ పర్సనాలిటీస్ గా ఉన్న తాము కొన్ని దశాబ్దాల కితం ఒకే చిత్రంలో కలిసి నటించిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఇప్పుడు కాలం మారడంతో మల్టీస్టారర్ లు కూడా తగ్గి మళ్ళీ ఇప్పుడిప్పుడే ఊపందుకుంటున్నాయి. అలా దాదాపు మూడు దశాబ్దాలు తర్వాత ఈ సెన్సేషనల్ కాంబినేషన్ అయితే రిపీట్ కానున్నట్టుగా తెలుస్తుంది. అయితే రజిని తన కెరీర్ లో 170వ చిత్రాన్ని దర్శకుడు టిజి జ్ఞానవేల్ తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. మరి ఈ ప్రాజెక్ట్ తో అయితే ఈ మాసివ్ కొలాబరేషన్ సాధ్యం కాబోతుంది అని తెలుస్తుంది. మరి దీనిపై మరిన్ని డీటెయిల్స్ రావాల్సి ఉన్నాయి.

## మాస్ అప్ డేట్ కి రెడీ అయిన టాలీవుడ్ టాప్ బ్యానర్

టాలీవుడ్ లో ప్రస్తుతం పలువురు స్టార్ హీరోలతో బడా ప్రాజక్ట్స్ నిర్మిస్తున్నారు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ వారు. టిజి విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల ఈ సంస్థ కు నిర్మాతలుగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో బ్రో, అలానే పాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్, మారుతీ ల మూవీ తో పాటు మరికొన్ని ప్రాజక్ట్స్ ప్రస్తుతం వీరి నిర్మాణంలో ఉన్నాయి. అలానే ప్రభాస్ నటించిన లేటెస్ట్ మైథలాజికల్ జానర్ మూవీ ఆదిపురుష్ తెలుగు రైట్స్ కూడా దక్కించుకున్న ఈ సంస్థ కొద్దిసేపటి క్రితం ఒక ఇంట్రెస్టింగ్ పోస్ట్ ని తమ సోషల్ మీడియా అకౌంట్స్ లో పోస్ట్ చేసింది. ఆ లావాకి ఓ పేరుంది, మ్యాసివ్ ఎరప్షన్ లోడింగ్ వెయిట్ చేయండి అంటూ వారు పెట్టిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. అయితే ఆ అప్ డేట్ మాస్ మహారాజా రవితేజ లేటెస్ట్ మూవీకి సంబంధించిందని టాక్. కాగా మరి వారి నుండి రానున్న ఆ అప్ డేట్ ఎవరి మూవీకి సంబంధించింది అనేది మాత్రం పక్కాగా తెలియాలి అంటే మరికొంత సమయం వెయిట్ చేయాల్సిందే అంటున్నాయి సినీ వర్గాలు.




## హిందీలో ఆదిపురుష్ హవా గ్యారెంటీనా?

డార్లింగ్ ప్రభాస్ శ్రీరాముడిగా కనిపించబోతున్న సినిమా ఆదిపురుష్. ఓం రౌత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం జూన్ 16న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతోంది. భారీ బడ్జెట్ తో టి-సిరీస్ అధినేత భూషణ్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ మూవీ ప్రమోషన్స్ యాక్టివిటీస్ జోరుగా సాగుతున్నాయి. ప్రభాస్ అమెరికాలో ఆదిపురుష్ ప్రమోషన్స్ లో పాల్గొన్నాడు. ఇంకా రిలీజ్ కి మరో ఐదు రోజులు మాత్రమే ఉంది. ప్రేక్షకులు ఆదిపురుష్ చిత్రాన్ని థియేటర్స్ లో చూడటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రామాయణం కథ ఆధారంగా తెరకెక్కిన చిత్రం కావడంతో ఏ విధంగా ప్రెజెంట్ చేసారనేది తెలుసుకోవాలని అనుకుంటున్నారు. ఇప్పటి వరకు రామాయణం కథకి ఒక శైలిలోనే అందరం చూడటం జరిగింది. అయితే ఆదిపురుష్ లో మాత్రం అరణ్యఖండ యుద్ధ ఖండ ఘట్టాలని పూర్తిగా మర్చి పాత్రలని సరికొత్తగా ఆవిష్కరించి ప్రెజెంట్ చేశారు. అందుకే ఆదిపురుష్ మూవీలో వార్ సీక్వెన్స్ కి ఓం రౌత్ ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. ఇదిలా ఉంటే ఈ సినిమాకి ఎక్కడ ఏ విధంగా ఆదరణ ఉంటుందనేదానిపై ట్రేడ్ పండితులు అంచనాలు వేస్తున్నారు. తెలుగులో కంటే హిందీ భాషలో ఆదిపురుష్ కి ఎక్కువ ఆదరణ వస్తుందని భావిస్తున్నారు. మొదటి రోజు ఓపెనింగ్స్ పరంగా తెలుగు హిందీ భాషలలో సమానంగా వచ్చిన రెండో రోజు నుంచి కంటెంట్ రీచ్ బట్టి నార్త్ బెల్ట్ లో మాత్రం ఆదిపురుష్ హవా కొనసాగే ఛాన్స్ ఉందంట. ముఖ్యంగా నార్త్ ఇండియన్ ఆడియన్స్ రామాయణంతో ఎమోషనల్ గా కనెక్ట్ అయ్యి ఉంటారు. ఈ కారణంగా రాముడి కథని ఎన్నిసార్లు అయిన చూస్తారు. అందుకే హిందీలో ఆదిపురుష్ చిత్రనికి ఆదరణ తెలుగు కంటే అధికంగా ఉంటుందని కలెక్షన్స్ పరంగా కూడా కచ్చితమైన వేరియేషన్స్ ఉంటాయని భావిస్తున్నారు. ప్రభాస్ సాహో మూవీ తెలుగులో ఎవరేజ్ అయితే హిందీలో మాత్రం బ్లాక్ బస్టర్ కలెక్షన్స్ వచ్చాయి. రాధేశ్యామ్ చిత్రానికి కూడా తెలుగులో కంటే హిందీలో ఎక్కువ ఆదరణ లభించింది. ఈ లెక్కలతో పాటు ఆదిపురుష్ లో ఒక్క ప్రభాస్ తప్ప మిగిలిన క్యాస్టింగ్ అంతా బాలీవుడ్ కి చెందిన వారే. ఈ కారణంగా నార్త్ ఇండియాలో ఆదిపురుష్ మూవీ హవా ఎక్కువగా ఉంటుంది. పఠాన్ తో కలెక్షన్స్ పరంగా హిందీలో ఆదిపురుష్ పోటీ పడుతుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు.





## కేరళ స్టోరీ మేకర్ మరో సంచలనానికి రెడీ!

ది కేరళ స్టోరీ తో దర్శకుడు సుదీప్తో సేన్ పేరు పాన్ ఇండియా వైడ్ మారు మ్రోగుతోంది. ఒక్క విజయం ఆయనకు ఎనలేని గుర్తింపు ను తీసుకొచ్చింది. ఉగ్రవాదాన్ని కేరళ నేపథ్యాన్ని ఆధారంగా చేసుకుని తెరకెక్కించిన సినిమా! బాక్సాఫీస్ వద్ద మోత మోగించింది. మాలీవుడ్ పరిశ్రమకి మరో మైల్ స్టోన్ మూవీగా నిలిచింది. ఇదే ఏడాది రిలీజ్ అయినా మరో మలయాళం సినిమా 2018కి బాక్సాఫీస్ వద్ద గట్టిపోటిని చ్చింది. ఈ నేపథ్యంలో సుదీప్తో సేన్ మరో సంచలనానికి రెడీ అవుతున్నారా? ఈసారి బయోపిక్ స్టోరీని టార్గెట్ చేసారా? అంటే అవుననే తెలుస్తుంది. బిజినెస్ మ్యాన్...సహారా ఇండియా పరివార్ వ్యవస్థాపకుడు సుబ్రత్ రాయ్ జీవిత కథని తెరకెక్కించే బాధ్యత తీసుకున్నారు.




సహారా శ్రీ టైటిల్ తో ఈ చిత్రాన్ని తెరెక్కిస్తున్నారు. ఇటీవలే సుబ్రత్ రాజ్ పుట్టిన రోజు సందర్భంగా ఓపోస్టర ని రిలీజ్ చేసారు. అందులో 25 వేల కోట్లు అని రాసిన చెక్ ని పట్టుకుంటాడు రాయ్. ఈ చిత్రం ద్వారా రాయ్ జీవిత కథని కళ్లకు కట్టబోతున్నారు. రాయ్ బిజినెస్ మ్యాన్ గా ఎలా ఎదిగారు? అటుపై సహారా సామ్రాజ్యం ఎలా విస్తరించింది? వంటి అంశాలు ఆసక్తికరంగా మలచబోతున్నారు. ఈచిత్రాన్ని సుదీప్తో సేన్ టేకప్ చేయడంతో సినిమాపై భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి. కేరళ స్టోరీ తర్వాత ఇలాంటి సంచలన బయోపిక్ ప్రకటించడంతో! మరోసారి ఇండియా వైడ్ సుదీప్తో పేరు జోరుగా వినిపిస్తుంది. రాయ్ జీవితంలో ఇంకెన్ని కోణాలు టచ్ చేయబోతున్నారు? అన్న ఉత్కంఠ నెలకొంది. ఈ చిత్రాన్ని లెజెండ్ స్టూడియోస్ పై జయంతి లాల్ గడ్- సందీప్ సింగ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి ఏ. ఆర్ రెహమాన్ సంగీతం అందిం స్తుండటం విశేషం. ఆయన బయోపి క్ లకు సంగీతం అందించడం చాలా రేర్. ఈ నేపథ్యంలో రెహమాన్ కమిట్ మెంట్ ఆసక్తికరంగా మారింది. అలాగే ఇందులో సుబ్ర తా రాయ్ పాత్రని ఎవరు పోషిస్తు న్నారు? అన్నది ఇంకా రివీల్ చేయ లేదు. దీన్ని పాన్ ఇండియాలో రిలీజ్ చేసే అవకాశం ఉంది. సుబ్రతా రాయ్ దేశ వ్యాప్తంగా ఎంతో ఫేమస్ అన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రారంభం కానుంది. గుల్జర్ సాహిత్యాన్ని సమకూర్చుతున్నారు.

## ఇంట్రెస్టింగ్ గా హైడ్ అండ్ సీక్ టైటిల్ లోగో!




సహస్ర ఎంటర్టైన్మెంట్స్ ప్రొడక్షన్ బ్యానర్ లో ప్రొడక్షన్ నెంబర్ 1 గా తెరకెక్కుతున్న సినిమాకు హైడ్ అండ్ సీక్ టైటిల్ ను ఖరారు చేశారు. విశ్వంత్ హీరోగా, శిల్పా మంజునాథ్, రియా సచ్ దేవ ప్రధాన పాత్రలుగా తెరకెక్కుతున్న ఈ సినిమా ద్వారా బసి రెడ్డి రానా దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. ఈ చిత్ర టైటిల్ లోగోను దర్శకుడు సుధీర్ వర్మ విడుదల చేశారు. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు చిన్న రామ్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుపుకుంటుంది. నరేంద్ర బుచ్చి రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమా ఫస్ట్ లుక్ త్వరలో విడుదల కానుంది. సాక్షి రంగారావు అబ్బాయి సాక్షి శివ, శ్రీధర్ రెడ్డి ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ మూవీ సీట్ ఎడ్జ్ క్రైమ్ థ్రిల్లర్ గా ఈ చిత్రం నిర్మితమవుతుంది. ఈ చిత్రానికి బ్యానర్ సహస్ర ఎంటర్టైన్మెంట్స్, సమర్పణ నిశాంత్ ప్రెజెంట్స్, దర్శకత్వం బసి రెడ్డి రానా, నిర్మాత నరేంద్ర బుచ్చి రెడ్డిగారి, సినిమాటోగ్రఫీ చిన్న రామ్, మ్యూజిక్ లిజో కె జోష్, ఎడిటర్ అమర్ రెడ్డి కుడుముల, ఆర్ట్ నిఖిల్ హాసన్, పిఆర్ఓ శ్రీధర్ లుగా వ్యవహరిస్తున్నారు.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com